AKSHITHA TV
ప్రతిక్షణం... ప్రజాపక్షం

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
epaper.aakshitha.com

BHUVI
Alkaline Water
Extra Hydrating than other water
Restores Ph balance in the body
Help's reduce signs of aging
increases Energy levels.
For Franchise Contact :
Cell : 9440469321 | 9010879980
6281201142 | 9959623321

akshithanews akshithatelugudaily

సంపుటి : 14 సంచిక : 126 | ఆదివారం 24, డిసెంబర్ 2023 | చీఫ్ ఎడిటర్ : యం.దాస్ | నల్లగొండ | హైదరాబాద్ | ఖమ్మం | వరంగల్ | మహబూబ్‌నగర్ | అమరావతి | పేజీలు : 8 , + ట్యాబ్ 8 వెల : రూ.5.00

# గిగ్ వర్కర్లకు రూ.10 లక్షల ఆరోగ్య బీమా

## గిగ్ వర్కర్లతో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి సమావేశం : మంత్రి పొన్నం



హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

ఆటో కార్మికులకు అన్యాయం చేయమని వారిని ఆదుకుంటామని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్ శనివారం నాడు గిగ్ వర్కర్లతో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి సమావేశం అయ్యారు. ఈ భేటీకి సంబంధిచిన వివరాలను మీడియాకు మంత్రి ప్రభాకర్ వివరించారు. ఈ సందర్భంగా మంత్రి ప్రభాకర్ మాట్లాడుతూ ఏఐసీసీ అగ్ర నేత రాహుల్ గాంధీ ఇచ్చిన మాటమేరకు సమావేశం పెట్టామన్నారు. హామీ ఇచ్చి నెల రోజులు కాకముందే గిగ్ వర్కర్స్‌తో సమావేశం అయినట్లు తెలిపారు. వీరికి 5 లక్షల ఆక్సిడెంటల్ ఇన్సూరెన్స్,10 లక్షల ఆరోగ్య శ్రీ వర్తిస్తుందని అన్నారు. ఓ అపార్ట్‌మెంట్‌లో కుక్క తరిమితే బిల్డింగ్‌పై నుంచి కింద పడిన యువకుడికి 2 లక్షల రూపాయలను ఇవ్వాలని సీఎం రేవంత్‌రెడ్డి నిర్ణయం తీసుకున్నారని చెప్పారు. ఆటో యూనియన్స్‌తో త్వరలోనే సమావేశం ఉంటుందన్నారు. ఆటో వ్యవస్థ మొత్తానికి కుప్ప కులలేదని .. ఆటో కార్మికులకు అన్యాయం చేయమని చెప్పారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఆర్టీసీ సంస్థ నిర్వీర్యం అయిందని మండిపడ్డారు. తెలంగాణలో 5 లక్షల మంది గిగ్ కార్మికులు ఉన్నారని తెలిపారు. వారందరికి ఆరోగ్య శ్రీ, ఆక్సిడెంటల్ బీమా వర్తిస్తుందని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు.

# దేశ కీర్తిని ప్రపంచానికి చాటిన గొప్ప మేధావి పీవీ..

- పరిపాలనలో సమూల మార్పులు తెచ్చిన వ్యక్తి
- పీవీ సంస్కరణలు సదా ఆచరణీయం
- దేశ ఆర్థిక వ్యవస్థపై సాహసోపేత నిర్ణయాలు
- భూమిని పేదవాడికి అందుబాటులోకి తీసుకొచ్చిన వ్యక్తి
- పీవీ, జైపాల్ రెడ్డి ఘాట్‌లను అభివృద్ధి చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది
- పీవీ కీర్తిని పెంచేలా తెలంగాణ ప్రభుత్వం పనిచేస్తుంది
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

2లో



దివంగత మాజీ ప్రధాని పీవీ నరసింహారావ 19వ వర్ధంతి సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాళులు అర్పించారు. శనివారం పీవీ జ్ఞాన భూమి వద్ద సీఎం, మంత్రులు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ... దేశ కీర్తిని ప్రపంచానికి చాటిన గొప్ప మేధావి పీవీ అని కొనియాడారు.

# పీవీకి భారతరత్న ఇచ్చి గౌరవించాలి : కేటీఆర్

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :



తెలంగాణ ముద్దుబిడ్డ, మాజీ ప్రధాని పీవీ నరసింహారావు వర్ధంతి సందర్భంగా.. పీవీ ఘాట్ వద్ద బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నేతలు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పలువురు నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. తెలుగు వారికి, తెలంగాణ వారికి, భారతదేశానికి వన్నె తెచ్చిన నేత పీవీ నర్సింహ రావు అని కొనియాడారు. పీవీ నరసింహారావు ఆనాటి ప్రధాని మన్మోహన్ సింగ్?తో కలిసి అప్పుల్లో కూరుకుపోయిన దేశాన్ని గాడిన పెట్టి తన వంతు సేవ దేశానికి అందించారు. పీవీ ఆదర్శాలకు అనుగుణంగా పనిచేయాలి. ఢిల్లీలో పీవీ ఘాట్ నిర్మించాలి. పీవీకి భారతరత్న ఇచ్చి గౌరవించాలి. కాంగ్రెస్ చేసిన అన్యాయం ఏదైతే ఉందో దాన్ని సరిదిద్దాలి. ప్రభుత్వంలో ఉన్నప్పుడు ఏదైతే డిమాండ్ చేశామో.. ఇప్పుడు కూడా అదే అడుగుతున్నాం. పీవీ నర్సింహ రావుకి సముచిత స్థానం కల్పించాలి. పరిపాలనలో సమూల మార్పులు తెచ్చి ఆదర్శంగా నిలిచిన వ్యక్తి పీవీ నరసింహ రావు. భూమిని పేదవాడికి అందుబాటులోకి తీసుకొచ్చిన వ్యక్తి పీవీ. పేదలకు భూములు పంచడానికి పీవీ బలమైన పునాదులు వేశారు. పీవీ మన మధ్య లేకపోయినా వారి సంస్కరణలు సదా ఆచరణీయం' అని కేటీఆర్ పేర్కొన్నారు.

# మళ్లీ కరోనా కలవరం..!

2లో



మొన్నటి వరకు ఉపశమనం కల్పించిన కరోనా మహమ్మారి మళ్లీ ప్రపంచాన్ని కలవరపెడుతున్నది. కేసుల సంఖ్య భారీగా విపరీతంగా పెరుగుతున్నది. దీంతో సర్వత్రా ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. గత నెల రోజుల్లో ప్రపంచ వ్యాప్తంగా 8.50లక్షల కొత్త కేసులు నమోదయ్యాయని ప్రపంచ ఆరోగ్య సంస్థ వెల్లడించింది. మహమ్మారి కారణంగా 3వేల మందికిపైగా ప్రాణాలు కోల్పోయారు.

# క్రైస్తవుల హక్కులను కాపాడుతాను

క్రైస్తవుల సమస్యలు, ఇబ్బందులను పరిష్కరించి వారి హక్కులను కాపాడుతానని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. శనివారం నాడు హుస్నాబాద్‌లో ప్రభుత్వం ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా క్రైస్తవులకు దుస్తులను పంపిణీ చేశారు.



వార్త 2లో

# రాష్ట్రపతి ముర్ముకు ఘనంగా వీడ్కోలు

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :



శీతాకాల విడిది ముగించుకొని ఢిల్లీకి పయనమైన రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు గవర్నర్ తమిళిసై, ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిలు ఘనంగా వీడ్కోలు పలికారు. బొల్లారంలోని రాష్ట్రపతి నిలయం నుంచి శనివారం ఉదయం 10 గంటలకు రాష్ట్రపతి హకీంపేటకు చేరుకున్నారు. ఎయిర్ పోర్ట్ కు చేరుకున్న రాష్ట్రపతి త్రివిధ దళాల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. గవర్నర్ తమిళిసై, సీఎం రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రులు సీతక్క, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతకుమారి, డీజీపీ రవి గుప్తా, సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి, మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్ పోట్రు లు రాష్ట్రపతికి శాలువా అందజేసి బై.. బై మేడం.. అంటూ వీడ్కోలు పలికారు.

# సిద్దిపేట అభివృద్ధి కోసం కృషి చేస్తా

సిద్దిపేట, అక్షిత ప్రతినిధి :



పేద ప్రజలు ప్రైవేట్ ఆస్పత్రికి వెళ్లి డబ్బులు వృథా చేసుకోవద్దని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు సూచించారు. శనివారం నాడు జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో 153 మందికి కళ్యాణలక్ష్మీ, జీఓ 59కింద 71మందికి పట్టాల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే హరీశ్‌రావు మాట్లాడుతూ... ప్రభుత్వ ఆస్పత్రిలో ఉన్న వసతులను ఉపయోగించుకోవా లని చెప్పారు.



మహిళా ప్రయాణికులకు ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పిస్తున్న టీఎస్ఆర్టీసీ కీలక విజ్ఞప్తి చేసింది. తక్కువ దూరం ప్రయాణించే మహిళలు పల్లె వెలుగు బస్సులు ఎక్కాలని కోరింది. తక్కువ దూరం ప్రయాణించేవారు ఎక్కువగా ఎక్స్‌ప్రెస్ బస్సులు ఎక్కుతున్నట్టుగా యాజమాన్యం దృష్టికి వచ్చిందని, పర్యవ సానంగా ఎక్కువ దూరం వెళ్లే ప్రయాణికులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని టీఎస్ఆర్టీసీ ఎండీ సజ్జనార్ తెలిపారు.

వార్త 2లో

# దేశ ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టిన ఘనత పీవీ సొంతం..

న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :



తెలంగాణ భవన్‌లో మాజీ ప్రధాన మంత్రి పీవీ నర్సింహారావు వర్ధంతి కార్యక్రమానికి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క హాజరై నివాళులర్పించారు.




వార్త 2లో

# ఎన్నికల జిమ్మిక్‌లో భాగంగానే పార్లమెంట్‌పై దాడి

## సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ



ఢిల్లీ, అక్షిత ప్రతినిధి :

పార్లమెంట్‌నే కాపాడలేని అసమర్థులు భారత దేశాన్ని ఎలా కాపాడతారని మోదీ ప్రభుత్వాన్ని సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ ఎద్దేవా చేశారు. శనివారం నాడు ఢిల్లీలోని సీపీఐ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ..."భారతదేశ చరిత్రలో ఇంత మంది ఎంపీలను సస్పెండ్ చేసిన ఘటన గతంలో ఎప్పుడూ లేదు. వారు చేసిన తప్పేంటి? పార్లమెంట్‌పై దాడి ఘటనపై చర్చకు పట్టుబట్టారు. ఒకవేళ ఏదైనా జరిగితే సభ్యులు చనిపోయేవారు కదా? బీజేపీ ఎంపీ పాస్ ఇవ్వడం నిజమా కాదా? పొరపాటున ఎంపీ ఇచ్చి ఉంటే ఏం చేసేవారు?

# దేశ కీర్తిని ప్రపంచానికి చాటిన గొప్ప మేధావి పీవీ..

పరిపాలనలో సమూల మార్పులు తెచ్చిన వ్యక్తి

పీవీ సంస్కరణలు సదా ఆచరణీయం

దేశ ఆర్థిక వ్యవస్థపై సాహసోపేత నిర్ణయాలు

భూమిని పేదవాడికి అందుబాటులోకి తీసుకొచ్చిన వ్యక్తి

పీవీ, జైపాల్ రెడ్డి ఘాట్‌లను అభివృద్ధి చేయాల్సిన బాధ్యత



ప్రభుత్వంపై ఉంది

పీవీ కీర్తిని పెంచేలా తెలంగాణ ప్రభుత్వం పనిచేస్తుంది

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

దివంగత మాజీ ప్రధాని పీవీ నరసింహారావ 19వ వర్ధంతి సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాళులు అర్పించారు. శనివారం పీవీ జ్ఞాన భూమి వద్ద సీఎం, మంత్రులు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ... దేశ కీర్తిని ప్రపంచానికి చాటిన గొప్ప మేధావి పీవీ అని కొనియాడారు. పరిపాలనలో సమూల మార్పులు తెచ్చి ఆదర్శంగా నిలిచిన వ్యక్తి పీవీ అని అన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థ ప్రశ్నార్ధకంగా మారినప్పుడు సాహసోపేత నిర్ణయాలు తీసుకున్నారన్నారు. బంగారాన్ని కుదవ పెట్టి అప్పులు తేవడంపై ఆయన ఒకే మాట చెప్పారని.. తెలివైన వాడు సగం ఆస్తిని కుదవపెట్టి అయినా సరే మిగతా ఆస్తిని కాపాడుకుంటారని ఆయన చెప్పారని గుర్తుచేశారు. భూమిని పేదవాడికి అందుబాటులోకి తీసుకొచ్చిన వ్యక్తి పీవీ అని అన్నారు. పేదలకు భూములు పంచడానికి పీవీ బలమైన పునాదులు వేశారని తెలిపారు. పీవీ మన మధ్య లేకపోయినా వారి సంస్కరణలు సదా ఆచరణీయమని చెప్పుకొచ్చారు. పీవీ ఘాట్, జైపాల్ రెడ్డి ఘాట్‌లను అభివృద్ధి చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. వీరిద్దరూ తెలంగాణకు లంకె బిందెల్లాంటి వారన్నారు. పీవీ కీర్తిని పెంచేలా తెలంగాణ ప్రభుత్వం పనిచేస్తుందని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

## మళ్లీ కరోనా కలవరం..!

నెలలో ప్రపంచవ్యాప్తంగా

52శాతం పెరిగిన కేసులు..!

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

మొన్నటి వరకు ఉపశమనం కల్పించిన కరోనా మహమ్మారి మళ్లీ ప్రపంచాన్ని కలవరపెడుతున్నది. కేసుల సంఖ్య భారీగా విపరీతంగా పెరుగుతున్నది. దీంతో సర్వత్రా ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. గత నెల రోజుల్లో ప్రపంచవ్యాప్తంగా 8.50లక్షల కొత్త కేసులు నమోదయ్యాయని ప్రపంచ ఆరోగ్య సంస్థ వెల్లడించింది. మహమ్మారి కారణంగా 3వేల మందికిపైగా ప్రాణాలు కోల్పోయారు. డిసెంబర్ 17 వరకు ప్రపంచవ్యాప్తంగా మొత్తం కరోనా సోకిన వారి సంఖ్య 77కోట్లు దాటగా.. వైరస్ కారణంగా 70లక్షల మంది మరణించినట్లు ప్రపంచ ఆరోగ్య సంస్థ పేర్కొంది. ప్రపంచవ్యాప్తంగా 1.18లక్షల మంది రోగులు ఆసుపత్రుల్లో చేరారు. ఇందులో 1600 మందికిపైగా రోగుల పరిస్థితి విషమంగా ఉందని, వారిని ఐసీయూలో చేర్చాల్సి వచ్చింది. ప్రపంచ వ్యాప్తంగా కరోనా ఇన్ఫెక్షన్ కారణంగా ఆసుపత్రుల్లో చేరిన రోగుల సంఖ్య 23 శాతం పెరిగిందని, ఐసీయూలో చేరిన రోగుల సంఖ్య 51 శాతం పెరిగిందని ప్రపంచ ఆరోగ్య సంస్థ తెలిపింది. ఇటీవల వెలుగు చూసిన ఒమిక్రాన్ సబ్‌వేరియంట్ జేఎన్.1 కేసులు సైతం వేగంగా పెరుగుతున్నాయి. ప్రస్తుతం వేరియంట్‌తో పెద్దగా ప్రమాదం ఏమీ లేకపోయినప్పటికీ చలి పెరుగుతున్న కొద్ది పలు దేశాల్లో శ్వాసకోశ వ్యాధుల ప్రమాదం సైతం పెరుగుతున్నట్లు నిపుణులు భావిస్తున్నారు. కొవిడ్ కొత్త వేరియంట్‌ను ప్రపంచ ఆరోగ్య సంస్థ పర్యవేక్షిస్తున్నట్లు చెప్పింది. ప్రస్తుతం ఉన్న వ్యాక్సిన్లతో దీన్ని ఎదుర్కోవచ్చని నిపుణులు పేర్కొంటున్నారు. ప్రస్తుతం కరోనాతో పాటు శ్వాసకోశ వ్యాధులు, ఇన్‌ఫ్లుఎంజా, ఆర్ఎస్‌వీ (%=వంజూఅతీఫ్‌శితీఎ ంఎఅఫ్‌ఋశ్రీ జఱతీబం%), న్యుమోనియా తదితర వ్యాధులు సైతం భారీగా విస్తరిస్తున్నాయి. ఈ క్రమంలో ప్రజలు బహిరంగ ప్రదేశాలకు వెళ్లే సమయంలో మాస్కులు ధరించడంతో పాటు భౌతిక దూరం పాటించేందుకు ప్రయత్నించాలని నిపుణులు సూచిస్తున్నారు.

## క్రైస్తవుల హక్కులను కాపాడుతాను

సిద్దిపేట జిల్లా, అక్షిత ప్రతినిధి :

క్రైస్తవుల సమస్యలు, ఇబ్బందులను పరిష్కరించి వారి హక్కులను కాపాడుతానని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. శనివారం నాడు హుస్నాబాద్‌లో ప్రభుత్వం ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా క్రైస్తవులకు దుస్తులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పొన్నం ప్రభాకర్, జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జె పాటిల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ప్రభాకర్ మాట్లాడుతూ... అన్ని మతాలను కాంగ్రెస్ పార్టీ గౌరవిస్తుంది. రాష్ట్రంలో ఎంత ఆర్థిక సంక్షోభం ఉన్న సంక్షేమ కార్యక్రమాలన్ని అమలు చేస్తాం. హుస్నాబాద్‌లోని మోడల్ స్కూల్ లో విద్యార్థులకు కారం పెట్టిన ఘటనపై కలెక్టర్‌తో మాట్లాడి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. హుస్నాబాద్‌లో మెడికల్ కాలేజ్, ఆర్టీవో కార్యాలయం ఏర్పాటుకు స్థల సేకరణ చేస్తున్నామన్నారు. హుస్నాబాద్ మున్సిపాలిటీ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి, భూ నిర్వాసితుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించి గౌరవెల్లి ప్రాజెక్టు పూర్తి చేసేలా కృషి చేస్తానని చెప్పారు. హుస్నాబాద్ నియోజకవర్గాన్ని నిర్లక్ష్యం చేయనని అన్నారు. రాజకీయాలకు అతీతంగా హుస్నాబాద్ ప్రాంతం అభివృద్ధికి కృషి చేస్తానని స్పష్టం చేశారు. 24 గంటలు నియోజర్గ ప్రజలకు అందుబాటులో ఉంటానని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.

## మహిళలకు టీఎస్ఆర్టీసీ కీలక విజ్ఞప్తి

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

మహిళా ప్రయాణికులకు ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పిస్తున్న టీఎస్ఆర్టీసీ కీలక విజ్ఞప్తి చేసింది. తక్కువ దూరం ప్రయాణించే మహిళలు పల్లె వెలుగు బస్సులు ఎక్కాలని కోరింది. తక్కువ దూరం ప్రయాణించేవారు ఎక్కువగా ఎక్స్‌ప్రెస్ బస్సులు ఎక్కుతున్నట్టుగా యాజమాన్యం దృష్టికి వచ్చిందని, పర్యవసానంగా ఎక్కువ దూరం వెళ్లే ప్రయాణికులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని టీఎస్ఆర్టీసీ ఎండీ సజ్జనార్ తెలిపారు. ఈ సమస్యను అధిగమించేందుకు తక్కువ దూరం ప్రయాణించే మహిళలు పల్లె వెలుగు బస్సులు ఎక్కాలని ఆయన విజ్ఞప్తి చేశారు. మరోవైపు కొందరు మహిళలు అనుమతించిన స్టేజీల్లో కాకుండా మధ్యలోనే బస్సులను ఆపాలంటూ సిబ్బందిపై ఒత్తిడి చేస్తున్నారని, ఇకపై ఎక్స్‌ప్రెస్ బస్సులను అనుమతించిన స్టేజీల్లో మాత్రమే ఆపుతారని స్పష్టం చేశారు. ఈ మేరకు సిబ్బందికి సహకరించాలని సజ్జనార్ కోరారు. దూర ప్రాంత ప్రయాణికులకు ప్రాధాన్యత ఇచ్చి సిబ్బందికి సహకరించాలని టీఎస్ఆర్టీసీ యాజమాన్యం విజ్ఞప్తి చేస్తోందని ఆయన వివరించారు. ఆర్టీసీ బస్సుల్లో మహిళా ప్రయాణికులకు ఉచిత ప్రయాణం విజయవంతంగా కొనసాగుతోందని, సహకరిస్తున్న సిబ్బందికి, ప్రయాణికులు అందరికీ ధన్యవాదాలు అని ఆయన అన్నారు.

## త్వరలో హైకోర్ట్ కు కొత్త భవనం











### హైకోర్ట్ భవన నిర్మాణ స్థల పరిశీలన

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

తెలంగాణ హైకోర్టు నూతన భవన నిర్మాణానికి కావలసిన అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నట్టు రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. ఇవ్వాల రాజేంద్రనగర్ మండలంలో హైకోర్టు భవనానికి కేటాయించిన 100 ఎకరాల స్థలాన్ని ఐటీ, పరిశ్రమల శాఖామాత్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు మరియు హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ అభినంద్ కుమార్ శావిలి, జస్టిస్ టి. వినోద్ కుమార్, జస్టిస్ లక్ష్మణ్, జస్టిస్ విజయసేనారెడ్డితో కలిసి పరిశీలించారు. అనంతరం మాట్లాడిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి.. గత ప్రభుత్వం ప్రజలకు సత్వర న్యాయం అందించడానికి కావల్సిన మౌళిక వసతుల కల్పనలో పూర్తిగా నిర్లక్ష్యంగా వ్యవహరించిందని.. ఇది ప్రజలకు తీరని ఇబ్బందులు కలిగించిందని ఆయన ఆక్షేపించారు. అందుకే ఇందిరమ్మ రాజ్యంలో ప్రజలకు అందవలసిన న్యాయ సౌకర్యాల కల్పనలో ఎక్కడా రాజీపడకుండా అద్భుతంగా హైకోర్టును నిర్మిస్తామని ఆయన తెలిపారు. జనవరిలో ముఖ్యమంత్రి శంఖుస్థాపన చేయనున్న ఈ భవన నిర్మాణం కక్షిదారులకు, న్యాయమూర్తులకు, న్యాయవాదుల అవసరాలకు సరిపడేలా, సకల సౌకర్యాలతో, ఆధునిక పద్ధతుల్లో ఉంటుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూశాఖ ముఖ్యకార్యదర్శి నవీన్ మిట్టల్, పంచాయితీరాజ్ కార్యదర్శి, ఎం రఘునందన్ రావు, న్యాయశాఖ కార్యదర్శి రేండ్ల తిరుపతి, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ భారతీ హోలికెరితో పాటు ఇతర హైకోర్టు న్యాయమూర్తులు, అధికారులు పాల్గొన్నారు.

## ఉత్తమ రైతులను సన్మానించిన జడ్పీ చైర్మన్, ఎమ్మెల్యేలు






మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :

జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా నల్గొండ జిల్లా పరిషత్ కార్యాలయంలో జిల్లాలో సేంద్రియ పద్ధతుల్లో వ్యవసాయం చేస్తున్న ఉత్తమ రైతులను శనివారం జిల్లా పరిషత్ చైర్మన్ బండ నరెందర్రెడ్డి, జిల్లాకు చెందిన మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి – బిఎల్ఆర్ నాగార్జున సాగర్ శాసనసభ్యులు కుందూరు జైవీర్ రెడ్డి, నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం, దేవరకొండ శాసనసభ్యులు బాలునాయక్ లు సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ సిఇఓ ప్రేమ్ కరణ్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి శ్రావణ్ కుమార్, అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## రైతు దినోత్సవం సందర్భంగా విద్యార్థులే రైతులుగా మారి..నాట్లు వేసిన వైనం:

అక్షిత, చిట్యాల:

జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా శనివారం చిట్యాల మున్సిపాలిటీ లోని ఆక్స్ఫర్డ్ పాఠశాల విద్యార్థులు రైతులతో కలిసి వట్టిమర్తి గ్రామంలోనీ పంట పొలాలలో రైతులుగా వేషధారణ గావించి నాట్లు వేశారు. అనంతరం విద్యార్థులు వ్యవసాయ%శీ% చేసే విధానం గురించి రైతులను అడిగి తెలుసుకున్నారు. రైతులు పంటను పండించడంలో అనుభవిస్తున్న కష్టాలను ప్రత్యక్షంగా వీక్షించడం జరిగింది. దేశానికి రైతే వెన్నుముక అన్న సామెతలో ఉన్న అర్థాన్ని క్షేత్ర స్థాయి పర్యటనలో తెలుసుకున్నారు. ఉపాధ్యాయులు వ్యవసాయం యొక్క ప్రాధాన్యతను వారికి వివరించారు. విద్యార్థులకు వ్యవసాయ పద్ధతుల గురించి తెలియజేయడం కోసం ప్రత్యక్ష పరిశీలన కోసం వ్యవసాయ క్షేత్రానికి వచ్చిన పాఠశాల యాజమాన్యంను మరియు విద్యార్థులను గ్రామ సర్పంచ్ బుర్రి రవీందర్ రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ గడ్డం విశ్వనాథ్, ప్రిన్సిపాల్ పెద్ది నరేందర్ నేత, ఉపాధ్యాయులు నమ్ముల ఆనంద్ కుమార్, షమీమున్నిసా బేగం పాల్గొన్నారు..



## అర్చకులు, ఫాదర్ లు, ఇమామ్ లకు త్వరలో గౌరవ వేతనాల పెంపు:

రాష్ట్ర దేవాదాయ, అటవీ, పర్యావరణ శాఖ మంత్రి శ్రీమతి కొండా సురేఖ

ఫీస్టు వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి కొండా సురేఖ

వరంగల్, అక్షిత బ్యూరో:

అర్చకులు, ఫాదర్ లు ఇమామ్ లకు త్వరలో గౌరవ వేతనాలు పెంచనున్నట్లు రాష్ట్ర దేవాదాయ, అటవీ, పర్యావరణ శాఖ మంత్రి శ్రీమతి కొండా సురేఖ తెలిపారు. శనివారం వరంగల్ జిల్లా పరిధి లో ప్రభుత్వ పరం గా అధికారికంగా అబ్బాస్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన ప్రీ క్రిస్మస్ వేడుకలకు మంత్రి ముఖ్య అతిథి గా హాజరై కేక్ కట్ చేసి, అవసరార్థులకు దుస్తులు పంపిణీ చేసి ఏర్పాటు చేసిన ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఈ సందర్భం గా ఏర్పాటు చేసిన సమావేశం లో మంత్రి మాట్లాడుతూ నియోజక వర్గ ప్రజల ఆశీస్సులతో మంత్రిని కావడం జరిగిందని, మంత్రి గా బాధ్యతలు చేపట్టిన తర్వాత అధికారికంగా నియోజక వర్గం లో చేపట్టిన కార్యక్రమం లో తొలి సమావేశం కావడం తన అదృష్టం గా భావిస్తున్నానని, క్రిస్మస్ పండగ సందర్భం గా ముందస్తు గా వేడుకల నిర్వహణకు ప్రత్యేక కమిటీ నీ ఏర్పాటు చేసుకొని నిర్వహించడం జరిగిందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నా మీద విశ్వాసం ఉంచి మంత్రిగా నాకు అవకాశం ఇచ్చారని, తనకు కేటాయించిన శాఖలకు వన్నె తెస్తానని, ఢిల్లీ కి రాజైన తల్లి కి కొడుకే అన్నట్లుగా తన తొలి ప్రాధాన్యత నియోజక వర్గ అభివృద్ధి కేనని, గతం లో తాను ఎం ఎల్ ఏ గా ఉన్న తరుణం లో క్రిస్టియన్ కాలనీ లో అభివృద్ధి పనులు నిర్వహించడం జరిగిందని, ఆలయాలు,మసీదులు, స్మశాన వాటికలు, కమ్యూనిటీ హాళ్లకు సుమారు రూ.400 కోట్ల తో అనేక అభివృద్ధి పనులు చేపట్టి వరంగల్ నగరాన్ని అభివృద్ధి చేశామని, కలెక్టర్, కమీషనర్ ల సహకారం తో తూర్పు నియోజక వర్గాన్ని ముందుకు తీసుకెళతానని అన్నారు. ఫాదర్ లు, అర్చకులు,ఇమామ్ లకు గౌరవ వేతనాలు పెంచాలనే అంశాన్ని మేనిఫెస్టో లో చేర్చడం జరిగిందని, అందుకు అనుగుణంగా రూ.12 వేలు అందించేలా త్వరలో నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. వరంగల్ (తూర్పు)నియోజక వర్గం లో మైనార్టీలు మధ్య ముందస్తు వేడుకలు జరుపుకోవడం సంతోషం గా ఉందని, ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా పనిచేస్తానని ఈ సందర్భం గా మంత్రివర్యులు హామీ ఇచ్చారు. ఈ సందర్భం గా ఫాదర్లు నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల్లో మంత్రి తో పాటు పాల్గొన్న కలెక్టర్ ప్రావీణ్య క్రిస్టమస్ పండగ సందర్భం గా ప్రజలకు ముందస్తు గా క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో కార్పొరేటర్లు గుండేటి నరేందర్, పోశాల పద్మ, పల్లం పద్మ, మరుపల్ల రవి, గుండు చందన తో పాటు వేడుకల నోడల్ అధికారి కృష్ణారెడ్డి,వివిధ చర్చి లకు చెందిన ఫాదర్ లు తదితరులు పాల్గొన్నారు.



## మాజీ ప్రధాని పీవీ నర్సింహారావు వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించిన కాంగ్రెస్ శ్రేణులు"





**వరంగల్,అక్షిత బ్యూరో:**

మాజీ ప్రధాని పివిబినరసింహారావు వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించిన వరంగల్ పశ్చిమ శాసనసభ్యుడు నాయిని రాజేందర్రెడ్డి వారితోపాటు జక్కుల రవీందర్ యాదవ్ 62వ డివిజన్ కార్పొరేటర్, 63వ డివిజన్ కార్పొరేటర్ విజయశ్రీరజలి 10వ డివిజన్ కార్పొరేటర్ తోటబివెంకన్న, ఐదవ డివిజన్ కార్పొరేటర్ పోతుల శ్రీమన్ మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు బంక సరళసంపత్ బీసీ సెల్ అధ్యక్షులు బొమ్మతిబివిక్రమ్, ఎన్.ఎస్.యు.ఐ అధ్యక్షులు సతీష్, నాయినిబిలక్ష్మారెడ్డి బొమ్మగానిబివెంకన్న, కుమార్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ముఖ్యనాయకులు, మహిళా నాయకురాలు, కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ సైనికులు తదితరులు పాల్గొన్నారు.

## తిరుమల వేంకటేశ్వరునికి మొక్కులు చెల్లించిన మాజీ ఎమ్మెల్యే నరేందర్



**వరంగల్ అక్షిత బ్యూరో:**

వైకుంఠ ఏకాదశి సందర్భంగా తిరుమల తిరుపతిలో తన ఇష్టదైవం శ్రీ వెంకటేశ్వర స్వామి ని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్.

## క్రిస్మస్ సందర్భంగా కార్మికులకు దుప్పట్ల పంపిణి

**చేర్యాల,డిసెంబర్ 23 అక్షిత ప్రతినిధి:**

చేర్యాల పట్టణంలోని నాగరాజ్ హోటల్ కార్మికులకు క్రిస్మస్ వేడుకల సందర్భంగా, శనివారం సంఘ సేవకులు అందే విజయ్ కుమార్ ఆధ్వర్యంలో 11 మంది కార్మికులకు దుప్పట్లను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాస్టర్ ఓనేసిము, ప్రేమ్ కుమార్, బుచ్చి రాములు, నాగరాజు మరియు ఉపాధ్యాయులు కనకయ్య తదితరులు పాల్గొన్నారు.



# పనుల విషయంలో తగ్గేదేలే..





**-బిటి రోడ్డు పనులు ప్రారంభం**

**-త్వరీతగా పూర్తి చేయాలని అధికారులకు ఆదేశం**

**జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి**


**జనగామ, అక్షిత ప్రతినిధి:**

జనగామ జిల్లా నర్మేట మండలం, ఐదేళ్ల ప్రభుత్వం ఏమి ఉన్నా పనుల విషయంలో అసలు తగ్గేదేలే అని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి భరోసా కల్పించారు..జనగామ నియోజకవర్గం నర్మెట రోడ్డు వైపున మెయిన్ రోడ్డు నుంచి ఎర్రగొల్ల పహాడు గ్రామం వరకు (దాదాపు 3కి.మీ )బిటి రోడ్డు పనులు గత ప్రభుత్వంలో రూ.90లక్షల నిధులు మంజూరు చేయగా శనివారం జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లా మాట్లాడుతూ గత ప్రభుత్వంలోనే రోడ్డు పనులు ప్రారంభించే సమయంలో ఎన్నికల నిర్వహణ కారణంతో పనులు ఆగిపోవడం జరిగిందన్నారు.. అనంతరం త్వరితగా పనులు పూర్తియ్యేలా చూడాలని అధికారులకు ఆదేశించారు..

# వామ్మో మళ్లీ కరోనా వచ్చిందంటూ ఉలిక్కి పడుతున్న ప్రజలు

**చేర్యాల,డిసెంబర్ 23 అక్షిత ప్రతినిధి:**

సిద్దిపేట జిల్లాలోని చేర్యాల మద్దూరు కొమురవెల్లి దుల్మిట్ట మండలాలకు చెందిన ప్రజలు ఈమధ్య కొంతకాలంగా కరోనా లేనందున ఎవరి పనిలో వారు లీనమై బ్రతుకుతున్న సమయంలో,ఈ మధ్యనే కేరళ రాష్ట్రంలో కోవిడ్ -19 కరోనా సంబంధించిన కొత్త వేరియంట్ జె ఎన్.1 ద్వారా కేసులు మొదలై విపరీతంగా పెరగడం ద్వారా, మన రాష్ట్రంలో కూడా హైదరాబాద్ వరంగల్ కరీంనగర్ వంటి తదితర పట్టణ ప్రాంతాల్లో 5,6 కరోనా కేసులు నిర్ధారణ అవుతున్న నేపథ్యంలో రాబోయే రోజుల్లో మన ప్రాంతంలో కూడా ఎవరి ప్రాణాలు ఎలా ఉంటాయో అంటూ,ఈ ప్రాంత ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. అసలే చలికాలం రోజులు ఈ సమయాల్లోనే వచ్చే న్యూ ఇయర్ మరియు సంక్రాంతి వేడుకలు వస్తున్నాయి, ఈ సంక్రాంతి వేడుకలకు హైదరాబాదు తదితర దూర ప్రాంతాల నుండి గ్రామాలకు వచ్చే ప్రజలు ఎవరెవరు ఎలా వస్తారో, ఎలా ఉంటారో, ఎవరెవరికి కలుస్తారో అంటూ,ఈ ప్రాంత ప్రజలు భయపడుతున్నారు. వైద్య నిపుణులు మాత్రం



ఎవరు భయపడవద్దని, ఎవరికైనా జలుబు దగ్గు జ్వరం ఆయాసం వంటి లక్షణాలు ఉంటే వెంటనే వైద్యున్ని సంప్రదించి తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. డాక్టర్ల సూచనల మేరకు కోవిడ్ -19 కరోనా కొత్త వేరియంట్ జె ఎన్.1 ద్వారా రోజురోజుకు కేసులు పెరుగుతున్న నేపథ్యంలో, ప్రాణ రక్షణకై ప్రతి ఒక్కరూ బయటకు వెళ్లేవారు మాస్కులు ధరిస్తూ, శాంటేషన్ ద్వారా చేతులను శుభ్రపరుస్తూ, డిస్టెన్స్ పాటించే విధంగా, ప్రతి ఒక్కరు నియమాలను పాటించి ప్రాణాలను కాపాడుకునే విధంగా తగు జాగ్రత్తలు తీసుకోవాలి.

## వైకుంఠ ఏకాదశి ప్రత్యేక పుజలో మంత్రి సురేఖ తూర్పు ప్రజలకు, ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు





**వరంగల్, అక్షిత బ్యూరో:**

వైకుంఠ ఏకాదశి సందర్భంగా వరంగల్ నగరంలోని బట్టల బజార్ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన దేవాలయ శాఖ మంత్రి కొండా సురేఖ.మంత్రి వెంట మాజీ మేయర్ గుండా ప్రకాష్ రావు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ. గత ఎన్నికల్లో వరంగల్ తూర్పు నియోజకవర్గం నుండి ఓటు వేసి గెలిపించిన నియోజకవర్గ ప్రజలకు ధన్యవాదాలు తెలిపిన కొండా సురేఖతనపై నమ్మకం పెట్టి మంత్రి పదవి ఇచ్చిన రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.వైకుంఠ ఏకాదశి సందర్భంగా రాష్ట్ర ప్రజలు సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరిన మంత్రిఎండోమెంట్ పరిధిలో రాష్ట్రంలో ఉన్న అన్ని దేవాలయాలను అభివృద్ధి చేస్తామని హామీ రాష్ట్రంలో ప్రజల శ్రేయస్సు కొరకు ప్రభుత్వ పాలన కొనసాగించడం జరుగుతుందని తెలిపిన మంత్రి రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆలయాల పునర్నిర్మాణాన్ని కొనసాగిస్తామని మంత్రి తెలిపారు.

# ముక్కోటి ఏకాదశి పర్వదిన సందర్భంగా శివాలయంలో ప్రత్యేక పూజలో పాల్గొన్న మాజీ కార్పొరేటర్ ముద్దగౌని లక్ష్మీప్రసన్న రామ్మోహన్ గౌడ్



**వనస్థలిపురం, అక్షిత ప్రతినిధి**

ముక్కోటి ఏకాదశి పర్వదిన సందర్భంగా శనివారం బి ఎన్ రెడ్డి నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ శ్రీమతి ముద్దగౌని లక్ష్మీప్రసన్న రామ్మోహన్ గౌడ్ శ్రీపురం కాలనీ లోని శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయం లో మరియు సాహెబ్ నగర్ శివాలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజ కార్యక్రమం లో శ్రీపురం కాలనీ అధ్యక్షులు రెటినేని ముత్యంరావు , మాజీ అధ్యక్షులు పద్మారెడ్డి , ఇబ్రహీంపట్నం కౌన్సిలర్ నీలం శ్వేతా బాలు ముదిరాజ్ మరియు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు .



## ప్రజలందరూ సుఖ సంతోషాలతో వర్ధిల్లాలి..!

**జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి...!!**





**జనగామ, అక్షిత ప్రతినిధి:**

జనగామ జిల్లా, జనగామ నియోజకవర్గంలోని ప్రజలందరూ స్వామివారి దయతో సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఆకాంక్షించారు.వైకుంఠ ఏకాదశి పర్వదినం సందర్భంగా శనివారం జిల్లా కేంద్రంలోని బాణాపురంలోని శ్రీ వేంకటేశ్వరస్వామి దేవస్థానంలో జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు.. దేవాలయ ఉత్తర ద్వారా దర్శనం చేసుకున్నారు.. నియోజకవర్గ ప్రజలకు వైకుంఠ ఏకాదశి శుభాకాంక్షలు తెలిపారు..రాష్ట్ర వ్యాప్తంగా వైష్ణవ ఆలయాల్లో వైకుంఠ ఏకాదశి ఘనంగా జరుగుతుందన్నారు..ఈ పర్వదినం ఉత్తర ద్వారా దర్శనం ప్రత్యేకత అని పేర్కొన్నారు. అనంతరం స్వామి వారి ఆశీస్సులు తీసుకున్నారు. ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు చేసి పల్లా రాజేశ్వర్ రెడ్డి కి ఆశీర్వాదం ఇచ్చారు.. అనంతరం ఆలయ అర్చకులు పల్లా రాజేశ్వర్ రెడ్డిని శాలువాతో సత్కారించారు...

## సంఘం పటిష్ఠతకు కృషి

**కరీంనగర్ పట్టణ ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షులు నవీన్ కుమార్**



**కరీంనగర్, అక్షిత ప్రతినిధి :**

ఆర్య వైశ్య మహాసభ పటిష్టతకు కృషి చేస్తానని కరీంనగర్ పట్టణ ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షులు నవీన్ కుమార్ అన్నారు. శనివారం నియామక పత్ర%శీ% అందుకున్న తదుపరి విలేకరులతో మాట్లాడుతూ తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా సంఘం పటిష్ఠతకు తమ వంతు కృషి చేస్తానని చెప్పారు.సంఘ పటిష్టత కోసం, అభ్యున్నతి కోసం చేపట్టే కార్యక్రమంల్లో తన సంపూర్ణ సహకారం అందించి, ఆర్యవైశ్య జాతికి సామాజికంగా, రాజకీయంగా పెంపొందించుటకు కృషి చేస్తానని నవీన్ కుమార్ తెలిపారు. కరీంనగర్ పట్టణ ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షులుగా దేవిశెట్టి నవీన్ కుమార్ నియామకం జరిగింది. ఈ మేరకు పట్టణ అధ్యక్షులు నగునూరి రాజేందర్ నియామక పత్రాన్ని నవీన్ కుమార్ కు అందచేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి పెద్ది వేణుగోపాల్, కోశాధికారి సుద్దాల వెంకటేష్, సంఘ సభ్యులు కొల్లిపాక శ్రీనివాస్, ఎల్లంకి సంతోష్ చిట్టి మల్ల ప్రశాంత్, పైడా రవి తదితరులు పాల్గొన్నారు.

## క్రిస్టమస్ సందర్భంగా బట్టలు పంపిణీ చేసిన మంత్రి కొండా సురేఖ



**వరంగల్, అక్షిత బ్యూరో:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్రిస్టమస్ కానుకగా బట్టల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న అటవీ, దేవాదాయ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ కేక్ కట్ చేసి క్రైస్తవ సోదరులకు శుభాకాంక్షలు తెలిపిన కొండా సురేఖ.మంత్రి వెంట జిల్లా కలెక్టర్ ప్రావిణ్య, కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.కొండ సురేఖ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు క్రైస్తవ మతస్తులకు బట్టల పంపిణీ.ప్రభు ఆశీర్వాదం వల్ల నేను మీ ముందు మంత్రిగా నిలబడ్డాను.మీకు ఏ ప్రభుత్వం కావాలో ఆ ప్రభుత్వాన్ని ఎన్నుకున్నారు. సోనియాగాంధీ ,రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి నాయకత్వంలో మీ అందరి బాధ్యత నాది.తూర్పు నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్లడం నా బాధ్యత.తూర్పు నియోజకవర్గం అభివృద్ధికి నేను ముందుంటాను.దేవాలయాలు, మసీదులు చర్చిల అభివృద్ధికి తోడ్పడతాను.మా ప్రభుత్వంలో




ఎలాంటి ఆర్భాటాలు ,నియంతృత్వ పోకడలు ఉండవు.ప్రజలు నిర్బంధ ప్రభుత్వము నుండి స్వేచ్ఛ ప్రభుత్వంలోకి వచ్చారన్నారు.

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

## సంపాదకీయం...

# రాష్ట్ర ఎన్నికల్లో కీలకం కానున్న మైనారిటీలు !



మణిపూర్‌లో క్రిస్టియన్లపై దాడులు చేసినా కేంద్రంలోని, ఆ రాష్ట్రంలోని బిజెపి సర్కారు సరిగ్గా స్పందించలేదనే అసంతృప్తి ఎ.పి లోనూ నెలకొని ఉంది. ఈ ఘటనపై పలు క్రిస్టియన్ సంఘాలు, ప్రజా సంఘాలు పెద్ద ఎత్తున నిరసనలు చేపట్టాయి. పై పరిణామాలతో ముస్లిం, క్రిస్టియన్ సామాజిక వర్గాలు బిజెపి పై ఆగ్రహంతో, ఆ పార్టీతో అంటకాగే పార్టీని కూడా శిక్షించాలనే దృఢ నిశ్చయంతో ఉన్నాయి. అయితే రాష్ట్రంలో వైఎస్ఆర్‌సిపి, టిడిపి-జనసేన కూటమి మైనార్టీల భావాలను పట్టించుకోకుండా ముందుకెళ్తే ఎదురుదెబ్బ తప్పదు.వేసవి కాలంలో జరగనున్న ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలు చలికాలంలోనే వేడిని పుట్టిస్తున్నాయి. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు ముగియడంతో ఇప్పుడు తెలుగువారి దృష్టి అంతా ఆంధ్రా ఎన్నికలపైనే ఉంది.

సంక్షేమ పథకాలే తమను మళ్లీ అధికారంలోకి తెస్తాయని వైఎస్ఆర్‌సిపి ఆశిస్తుండగా, ప్రభుత్వ వ్యతిరేకతతో అధికార మార్పిడి ఖాయమని టిడిపి-జనసేన కూటమి భావిస్తోంది. ఆ పార్టీలు సంక్షేమ పథకాలు, అభివృద్ధి, ప్రభుత్వ వ్యతిరేకత వంటి అంశాలపైనే దృష్టి కేంద్రీకరిస్తున్నాయి. అంతకంటే ఎక్కువగా ముస్లిం, క్రిస్టియన్ మైనార్టీలు రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో కీలక పాత్ర పోషించనున్నారని చెప్పవచ్చు.మైనార్టీల జనాభా, గత ఎన్నికల్లో వారు అనుసరించిన విధానం అంశాలను పరిశీలించడంతోపాటు ప్రస్తుత రాష్ట్ర రాజకీయ పరిస్థితులను కూడా పరిగణలోకి తీసుకుంటూ 'పీపుల్స్ పల్స్' శాస్త్రీయంగా అధ్యయనం చేసింది. ఎపి లో సుమారు పది శాతం ముస్లింలు, ఒక శాతం క్రిస్టియన్లు ఉన్నట్టు గణాంకాలు చెబుతున్నాయి. ఎస్‌సి, ఎస్‌టి, బిసి లతో పాటు అగ్రవర్ణాలలో కూడా మత మార్పిళ్లు జరుగుతున్నాయి (ఇలాంటివి అధికారిక గణాంకాల్లో వ్యక్తం కావు). ఎన్నికల్లో మైనార్టీల ప్రభావం ఉండబోతోంది. ఉమ్మడి కృష్ణా, గుంటూరు, నెల్లూరు, అనంతపురం, చిత్తూరు జిల్లాలలో పది శాతానికి పైగా, కడప, కర్నూలు జిల్లాలలో పదిహేను శాతానికి పైగా మైనార్టీలున్నారు. ప్రధానంగా ముస్లింలు 64 స్థానాలకు పైగా అసెంబ్లీ నియోజక వర్గాల్లో నిర్ణయాత్మకంగా ఉన్నారని అంచనా.మైనార్టీల నిర్ణయం రాష్ట్రంలోని రాజకీయ పరిస్థితుల కంటే బిజెపి పైనే అధికంగా ఆధారపడి ఉంటోంది. ఇక్కడి పార్టీలు బిజెపి కి అనుకూలంగా, వ్యతిరేకంగా వ్యవహరించే తీరునుబట్టి ముస్లింలు నిర్ణయం తీసుకుంటారని గత ఎన్నికల అనుభవాలు చెబుతున్నాయి. రాష్ట్రంలో టిడిపి, వైఎస్ఆర్‌సిపి గత ఎన్నికల్లో పొందిన ముస్లిం ఓట్ల శాతాన్ని పరిశీలిస్తే ఆసక్తికరమైన అంశాలు వెలుగులోకి వచ్చాయి. సిఎస్‌డిఎస్-లోక్‌నీతి డేటాను పరిశీలిస్తే బిజెపి తో పొత్తు పెట్టుకోకుండా పోటీ చేయడంతో టిడిపి 1996లో 36.7 శాతం, 1998లో 46.6శాతం, 2009లో 24.8శాతం, 2019లో 46శాతం ముస్లిం ఓట్లు పొందింది. అదే బిజెపి తో కలిసి పోటీ చేసిన 1999లో 28.2శాతం, 2004లో 34శాతం, 2014లో 33శాతం ముస్లిం ఓట్లు పొందింది. బిజెపి తో పొత్తు పెట్టుకొని పోటీ చేసినప్పుడు ముస్లిం మద్దతు కోల్పోతున్న టిడిపి, బిజెపి తో కలవకుండా పోటీ చేసినప్పుడు మాత్రం అధికంగా ముస్లిం ఓట్లను పొందుతోంది. బిజెపి తో పొత్తు లేకుండా 2009లో పోటీ చేసిన టిడిపి కి 24.8 శాతం ఓట్లే రావడానికి ప్రధాన కారణం అప్పుడు జరిగిన ప్రత్యేక తెలంగాణ ఉద్యమం కీలక దశలో ఉండడమే.రాష్ట్ర విభజన తర్వాత వైఎస్ఆర్‌సిపి 2014లో రికార్డు స్థాయిలో 66 శాతం మైనార్టీల మద్దతు పొందింది. అదే 2019 ఎన్నికలొచ్చే సరికి 17 శాతం ఓట్లు కోల్పోయి 49 శాతం ఓట్లే పొందింది. దీనికి ప్రధాన కారణాలు ఆ ఎన్నికలకు ముందు జగన్ బిజెపి కేంద్ర నాయకులతో సత్సంబంధాలు కొనసాగించ డంతో పాటు చంద్రబాబు బిజెపి కి వ్యతిరేకంగా కఠినంగా వ్యవహరించడం. ఈ చరిత్రలను పరిశీలిస్తే ఆంధ్రప్రదేశ్‌లో ఏ మాత్రం ప్రభావం లేని బిజెపి పరోక్షంగా ఇతర పార్టీల గెలుపోటములపై ప్రభావం చూపిస్తుందని చెప్పవచ్చు.వైఎస్.రాజశేఖర రెడ్డిని తమ ఆరాధ్య దైవంగా భావించే వైఎస్ఆర్‌సిపి ప్రస్తుతం వైఎస్ఆర్ ప్రధాన ఆశయమైన సెక్యులర్ భావాలకు తిలోదకాలిస్తుందనే భావన రాష్ట్రంలోని మైనార్టీలలో నెలకొంది. వైఎస్ఆర్ ఎప్పుడూ రాజీ పడకుండా బిజెపి, సంఘ్ పరివార్ సంస్థలకు వ్యతిరేకంగా వ్యవహరించారు. ఒకానొక సమయంలో వైఎస్ఆర్‌పై ఆర్‌ఎస్‌ఎస్ కేసు కూడా పెట్టింది. ఇందుకు భిన్నంగా వైఎస్.జగన్ ప్రతిపక్షంలో ఉన్నా, అధికారంలో ఉన్నా అనేక కారణాలతో మొదటి నుండి బిజెపి తో ప్రత్యక్షంగా, పరోక్షంగా సయోధ్యగానే మెలుగుతున్నారు. 2014లో వైఎస్ఆర్‌సిపి ఓడిపోయిన తర్వాత నరేంద్ర మోడీ ప్రధానిగా ప్రమాణస్వీకారం చేయకముందే జగన్ కలిశారు. అప్పటి నుండే జగన్ బిజెపి పై సాఫ్ట్‌కార్నర్‌గా ఉంటున్నారు. వైఎస్ఆర్‌సిపి ఇప్పటి వరకూ బిజెపితో ప్రత్యక్షంగా పొత్తు పెట్టుకోకపోయినా, కేంద్రంలో అందరి కంటే ముందే బిజెపి కి మద్దతు ఇస్తుండడంతో రాష్ట్రంలోని మైనార్టీలు జగన్ ప్రభుత్వంపై ఆగ్రహంగా ఉన్నారు. వైఎస్ఆర్‌సిపి కి రాష్ట్రంలో మొదటి నుండి ముస్లింలు, క్రిస్టియన్లు ఏకపక్షంగా మద్దతిస్తున్నారు. ముస్లింలతోపాటు క్రిస్టియన్లకు కూడా జగన్ బిజెపి దోస్తీ నచ్చడం లేదు. క్రిస్టియన్ల ఓటింగ్ శాతం తక్కువే అయినా మత మార్పిడితో క్రిస్టియన్లుగా మారుతున్న సామాజిక వర్గాలకు కూడా బిజెపి తో సయోధ్యపై జగన్ అంటే గుర్రుగా ఉన్నారు. బిజెపి తో జగన్ తీరు ఇలాగే కొనసాగితే అసెంబ్లీ ఎన్నికల్లో వైఎస్ఆర్‌సిపి ముస్లిం ఓట్లను నష్టపోయే అవకాశాలున్నాయని ఆ పార్టీ సానుభూతిపరులు భావిస్తున్నారు.టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు మొదటి నుండి బిజెపి పట్ల దృఢవైఖరితో లేకుండా అవకాశవాద రాజకీయాలకు పాల్పడుతున్నారు. 1998లో చంద్రబాబు బిజెపి ని విమర్శిస్తూ ఆ పార్టీ మసీదులు కూలుస్తుంటే తాము మసీదులు నిర్మిస్తున్నా మంటూ వ్యాఖ్యానించారు.

## ఒప్పో నుంచి కొత్త ఎ59 5జి




**న్యూఢిల్లీ :**

ప్రముఖ స్మార్ట్‌ఫోన్ ఉత్పత్తుల కంపెనీ ఒప్పో తన ఎ సీరిస్‌లో కొత్తగా ఎ59 5జిని విడుదల చేసింది. 4జిబి, 128జిబి వేరియంట్ ధరను రూ.14,999గా నిర్ణయించింది. 5,000 ఎంఎహెచ్ బ్యాటరీ, డ్యూయల్ కెమెరాతో దీన్ని ఆవిష్కరించింది. వెనకవైపు 13 ఎంపి ప్రధాన కెమెరా, 2 ఎంపి కెమెరా, సెల్ఫీ కోసం 8 ఎంపి కెమెరాను అమర్చింది. డిసెంబరు 25 నుంచి ఆన్‌లైన్, ఆఫ్‌లైన్‌లో లభ్యమవుతుందని తెలిపింది. ఎంపిక చేసిన బ్యాంక్ కార్డులపై రూ.1,500 వరకు తగ్గింపును అందిస్తున్నట్లు పేర్కొంది.

## 2025లో విండోస్ 10ఒఎస్ నిలిపివేత

**వాషింగ్టన్ :**

మైక్రోసాఫ్ట్ సంస్థ తన విండోస్ 10 ఆపరేటింగ్ సిస్టమ్ (ఒఎస్) సర్వీసు మద్దతును నిలిపివేయనున్నట్లు ప్రకటించింది. 2025 అక్టోబర్ 14 నుంచి ఈ ఒఎస్‌ను ఉపసంహరిస్తున్నట్లు పేర్కొంది. దీనివల్ల విండోస్ 10తో పనిచేస్తున్న కంప్యూటర్లలో మైక్రోసాఫ్ట్ నుంచి ఎలాంటి సెక్యూరిటీ అప్‌డేట్స్ రావని కెనాలసిస్ రీసెర్చ్ వెల్లడించింది. దీంతో యూజర్లు తప్పక కొత్త కంప్యూటర్లు లేదా కొత్త ఒఎస్‌ను కొనుగోలు చేయాల్సిన రావొచ్చు. దాదాపు 24 కోట్ల కంప్యూటర్లపై ప్రభావం పడనుందని అంచనా. కాగా.. పాత కంప్యూటర్ల స్థానంలో కొత్తవి కొనుగోలు చేయడం వల్ల సుమారు 480 మిలియన్ కిలోల ఎలక్ట్రానిక్ వ్యర్థాలు పోగవుతాయని కెనాలసిస్ అంచనా వేసింది.





# డావో.. సహజ జీవన మార్గం..


డాక్టర్ కాళ్ళకూరి శైలజ కలం నుండి వెలువడిన ఓ అద్భుతమైన, ఆధునిక మానవుడికి అత్యావశ్యకమైన ప్రాకృతిక జీవన స్పృహను జాగృతం చేసే ఒక గొప్ప పుస్తకం ఇది. ఈ పుస్తకాన్ని మూడేళ్ల క్రిందట రచయిత ఆంగ్లంలో చదివిన వెంటనే, ఆ భావ ధారతో తాదాత్మ్యం చెందారు. ఎంత కష్టపడైనా దీన్ని తెలుగులోకి అనువాదం చేయాలన్న సంకల్పం తీసుకున్నారు ఆమె. అందుకుగాను ఆమె మూడు సంవత్సరాలపాటు తన వ్యక్తిగత, వృత్తి గత కార్యకలాపాలను నిభాయించుకున్నారు. సంక్లిష్టమైన ఈ రచనను, సరళమైన తెలుగు భాషలో మూలానికి సంబంధించిన భావధారకు ఏమాత్రం ఔచిత్య భంగం కలగకుండా అనువదించారు. అందుకు రచయిత ఎంతేని ప్రశంశాపాత్రురాలు.అసలు 'డావో' అంటే సహజ జీవన మార్గం అని అర్థం. ఈ మార్గాన్ని ప్రపంచానికి మొట్టమొదటి సారిగా ఎత్తి చూపించిన వాడు 'లావో జి' అనే చైనా ఫిలాసఫర్. ఆయన దాదాపుగా మరో పేరెన్నికగన్న చైనా ఫిలాసఫర్ కన్‌ఫ్యూషియస్ కన్నా వయసులో కొంచం పెద్దవాడు అంటారు. అయితే, ఆధునిక కాలపు పరిశోధకులు మాత్రం అటువంటి పేరుగల వ్యక్తి చారిత్రకంగా లేడని, అనాదిగా సమాజంలో, ప్రచారంలో వున్న కొన్ని వివేక సూత్రాలను ఆ పేరు మీద సంకలనం చేసి, ప్రచారంలోకి తెచ్చారని చెబుతున్నారు.

మొత్తం మీద ఏడు ఖండికలుగా విభజించబడిన ఈ గ్రంథంలో అత్యధిక భాగం ఒక గురువు తనను ఆశ్రయించి వచ్చిన శిష్యుని సందేహాలకు తగు విధంగా నివృత్తి మార్గాలను వివరించడం వుంటుంది. ఈ పుస్తకాన్ని మిగతా పుస్తకాల మాదిరిగా ఏకబిగిన చదివి, ఆవల పడవేయడానికి సాధ్యం కాదు. ప్రతిరోజూ కొద్ది కొద్దిగా పారాయణ గ్రంథం మాదిరిగా చదువుకుంటూ ఉండాలి. అప్పుడే అందుబాటులో వున్న వనరుల సాయంతో, తేనె పట్టును పిండితే కొద్ది కొద్దిగా తేనె దొరికినట్టుగా దీనిలోని అసలు తత్త్వం అవగాహన కొస్తుంది. అట్లా అవగాహనకు వచ్చినకొద్దీ అన్నీ వుండి ఏమీలేని దానిగా కనిపించే ప్రకృతి మూలల్లోకి మనం తిరిగి చేరుకోవడానికి ఒక మార్గం దొరుకుతుంది.ఇందులో ఓ చోట కళారూపాలకు చూపిన నిజమైన ప్రాకృతిక ఉదాహరణలను చూస్తే పాఠకుల నయనాలు ఆనందంతో విశాలమవుతాయి. అవి నెమలీకలోని రంగుల కలనేత, దర్జీపిట్ట అల్లిన గూడు, ఋతువర్ణాలతో ముస్తాబయ్యే భూమి, సూర్యచంద్రుల కాంతిని మేఘాల నడుమ పొదువుకున్న ఆకాశం. మరోచోట, ఒక పాటను రచించడమంటే ఆ కవి ఎంత సంవేదన చెందాలో ఇలా వివరించబడింది. మనిషి ఒక పాటను సృష్టించడమంటే ఒక వాగు రాళ్ళపై ప్రవహించినంత సులభం కాదు. మొదట తగినంత శిక్షణ తీసుకోవాలి, సాధన చేయాలి. గీత రచనా సంవిధానం, ఛందస్సు సమగ్రంగా నేర్చుకోవాలి. అట్లా పాట అంటే పొంగి పొర్లవలసిన నిజమైన ఊట. మరొక చోట కళను గురించి చెబుతూ.. ఏదైతే కాలానుక్రమంలో పుట్టి, ఆ తరువాత సమసిపోకుండా, శాశ్వతత్వం నుండి ఆరంభమై, అంతే గాంభీర్యంతో నిలిచి ఉంటుందో అదే కళ.

ఇందులో ప్రేమను గురించి కూడా గొప్పగానూ, కొంత విభిన్నంగానూ చెప్పబడింది. అదేమిటంటే..'మహిమాన్వితమైన జీవరసం ఏదైనా ఉంటే అది ప్రేమే! ప్రేమ గాలిలాంటిదైతే, ఆప్యాయత నీటి వంటిది. గాలి లేక ప్రాణం లేదు. కానీ, నీరు లేనిది జీవం సాధ్యం కాదు కదా! నీటికి దాహాన్ని తగ్గించి, ప్రాణాన్ని పోషించే మెరుగైన లక్షణం ఉంటుంది. అలాగే బదులు కోరే ప్రేమకన్నా ఏమీ కోరుకోని ఆప్యాయతతోనే అనుబంధాలు ధృఢంగా ఉంటాయి. ప్రేమ మోహంతో ముడిపడి బంధించే సంకెలలా కాక, సహజసిద్ధమైన గాలి, నీరు, సూర్యకాంతి, వాన, పూగంధంలా విస్తరించినప్పుడే మనిషికి ఆనందాన్నిస్తుంది' అంటూ రచయిత్రి శైలజ తనదైన శైలిలో వ్యాఖ్యానించడం చదువరికి గొప్పగా అన్పిస్తుంది.ప్రేమ అంటే చైతన్యం. చరచరా సృష్టిని, అందులో నిన్నూ స్పష్టంగా చూడగల ఎరుక ప్రేమ. నిర్మలానంద, చిరంతన ప్రేమను మన' ఏలిక' గా మనమంతా గుర్తెరగాలి. సుఖదుఃఖాలు నదిలో నీళ్ళు/జీవితం నదీగర్భం. డావో.. ఒక జీవన విధానం.ముందు మాటలు, తుది పలుకులు విడిచి పెట్టి సుమారు తొంభై పేజీలు మాత్రమే వున్న ఈ చిన్ని పుస్తకం జిజ్ఞాణువులైన పాఠకులందరూ తప్పకుండా చదవాల్సిన ఒక అద్భుతమైన గ్రంథం. ఇందులోని ఒక్కో పదం ఒక్కో జ్ఞాన దొంతర. ఆ దొంతరలోని ప్రత్యక్షర సందేశాన్ని నిశితంగా ఆవాహన చేసుకొని, ప్రతివారూ శాంతి, ప్రేమ, కరుణ, సంయమనంతో హాయిగా జీవించడం ఎలాగో తెలుసుకుంటారని ఆశిస్తున్నాను.




## ద్రవ్యోల్బణంతో వినిమయానికి దెబ్బ : ఆర్‌బిఐ




**న్యూఢిల్లీ :**

వినిమయ డిమాండ్‌ను ద్రవ్యోల్బణం దెబ్బ తీస్తుందని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) పేర్కొంది. వినియోగదారుల వ్యయానికి హెచ్చు ధరలు ప్రతికూలంగా మారాయని ఆర్‌బిఐ తన డిసెంబర్ బులిటెన్‌లో పేర్కొంది. ఇది ఉత్పాదక కంపెనీల మొత్తం వృద్ధికి, వాటి మూలధన వ్యయాలకు ఆటంకం కలిగిస్తోందని విశ్లేషించింది. ద్రవ్యోల్బణాన్ని సత్వరమే తిరిగి లక్ష్యానికి తీసుకురాకపోతే, సమర్థవంతంగా నియంత్రించకపోతే.. ఆర్థిక వృద్ధి నిలిచిపోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేసింది. వచ్చే 2024-25 తొలి మూడు త్రైమాసికాల్లో రిటైల్ ద్రవ్యోల్బణం సూచీ 4.6 శాతానికి తగ్గొచ్చని ఆర్‌బిఐ డిప్యూటీ గవర్నర్ మైఖెల్ దేబబ్రత పాత్ర నేతృత్వంలోని బృందం ఈ కథనం రాసింది. ఈ బులిటెన్‌లో 2024లో ప్రపంచ వృద్ధి వేగం మరింత నెమ్మదించవచ్చని విశ్లేషించింది. గడిచిన నవంబర్ మాసంలో రిటైల్ ద్రవ్యోల్బణం సూచీ 5.6 శాతానికి చేరిన విషయం తెలిసిందే. ఉల్లిపాయలు, టామాటోలు వంటి నిత్యావసర వస్తువుల ధరలు పెరగడం వల్ల రాబోయే నెలల్లో ద్రవ్యోల్బణం పెరిగే అవకాశం ఉందని ఆర్థికవేత్త సుజన్ హజ్రా పేర్కొన్నారు.

## పోకో నుంచి ఎం6 5జి ఫోన్ ఆవిష్కరణ

**న్యూఢిల్లీ :**

ప్రముఖ స్మార్ట్‌ఫోన్ల తయారీ సంస్థ పోకో శుక్రవారం మార్కెట్లోకి ఎం6 5జి ఫోన్‌ను విడుదల చేసింది. మూడు స్టోరేజీ వేరియంట్లలో లభించే ఈ ఫోన్ బేసిక్ మోడల్ 4జిబి ర్యామ్, 128 జిబి ఇంటర్నల్ స్టోరేజీ ధరను రూ.10,499గా ప్రకటించింది. రెండు రంగుల్లో దీన్ని విడుదల చేసింది. వెనుకవైపు 50 మెగా పిక్సెల్ ఎఐ కెమెరా, సెల్ఫీ కోసం 5ఎంపి కెమెరాను అమర్చింది. ఈ నెల 26 నుంచి ఆన్‌లైన్‌లో లభ్యమవుతుందని తెలిపింది.



# మిర్యాలగూడ నుండి బొమ్మకల్ వరకు బస్సు నడపాలి... టిడిపి ప్రధాన కార్యదర్శి కట్ట అనంతరెడ్డి



**అక్షిత న్యూస్ మాడుగుల పల్లి :**

మండల పరిధిలోని ఇసుక బావి గూడెం గ్రామంలో టిడిపి మండల పార్టీ ప్రధాన కార్యదర్శి కట్టా అనంతరెడ్డి శనివారం మాట్లాడుతూ నూతనంగా ఏర్పాటైన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీలలో భాగంగా మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించారు అయితే మాడ్గులపల్లి మండలంలోని కుక్కడం గంద్రవానిగూడెం ఇసుక బావి గూడెం తోపుచర్ల సిత్యతండా గణపతి వారి గూడెం మీదుగా బొమ్మకల్ అనేక గ్రామాలకు బస్సు సౌకర్యం లేకపోవడం వల్ల మహిళలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం ఉచిత బస్సు సౌకర్యం కల్పించినందున మహిళలు సాధ్యమైనంత వరకు వారి పనుల నిమిత్తం ప్రయాణం చేస్తున్నారూ కానీ ఆ సౌకర్యాన్ని వినియోగించుకోవాలంటే అన్ని గ్రామాలకు ప్రతి రోజు ఉదయం,సాయంత్రం బస్సు నడపాలని తెలిపారు గతంలో మిర్యాలగూడ నుండి తోపుచర్ల బొమ్మకల్ పాములపహాడ్ సూర్యాపేట వరకు బస్సును నడిపారు కానీ ప్రస్తుతం బస్సు నిలిపివేయడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు కావున వెంటనే మండలంలోని అన్ని గ్రామాలకు బస్సును పునరుద్ధరించాలని కోరారు.

# పీవీకి భారతరత్న ఇచ్చి గౌరవించాలి ..కేటీఆర్

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**





తెలంగాణ ముద్దుబిడ్డ, మాజీ ప్రధాని పీవీ నరసింహారావు వర్ధంతి సందర్భంగా.. పీవీ ఘాట్ వద్ద బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నేతలు నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పలువురు నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. తెలుగు వారికి, తెలంగాణ వారికి, భారతదేశానికి వన్నె తెచ్చిన నేత పీవీ నర్సింహ రావు అని కొనియాడారు. పీవీ నరసింహారావు ఆనాటి ప్రధాని మన్మోహన్ సింగ్?తో కలిసి అప్పుల్లో కూరుకుపోయిన దేశాన్ని గాడిన పెట్టి తన వంతు సేవ దేశానికి అందించారు. పీవీ ఆదర్శాలకు అనుగుణంగా పనిచేయాలి. ఢిల్లీలో పీవీ ఘాట్ నిర్మించాలి. పీవీకి భారతరత్న ఇచ్చి గౌరవించాలి. కాంగ్రెస్ చేసిన అన్యాయం ఏదైతే ఉందో దాన్ని సరిదిద్దాలి. ప్రభుత్వంలో ఉన్నప్పుడు ఏదైతే డిమాండ్ చేశామో.. ఇప్పుడు కూడా అదే అడుగుతున్నాం. పీవీ నర్సింహ రావుకి సముచిత స్థానం కల్పించాలి. పరిపాలనలో సమూల మార్పులు తెచ్చి ఆదర్శంగా నిలిచిన వ్యక్తి పీవీ నరసింహా రావు. భూమిని పేదవాడికి అందుబాటులోకి తీసుకొచ్చిన వ్యక్తి పీవీ. పేదలకు భూములు పంచడానికి పీవీ బలమైన పునాదులు వేశారు. పీవీ మన మధ్య లేకపోయినా వారి సంస్కరణలు సదా ఆచరణీయం' అని కేటీఆర్ పేర్కొన్నారు.

# "మిర్యాల" సమగ్రాభివృద్ధికి కృషి

## అందరి సహకారంతో ఎమ్మెల్యేను అయ్యా

## మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి




**వేములపల్లి, అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడ నియోజకవర్గ ప్రజల ఆశీర్వాదంతో ఎమ్మెల్యేగా గెలుపొందానని అధికారులు, ప్రజాప్రతినిధుల సహకారంతో మిర్యాలగూడ నియోజకవర్గ సమగ్రాభివృద్ధికి కృషి చేస్తానని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. శనివారం వేములపల్లి మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ పుట్టల సునీత కృపయ్య అధ్యక్షతన జరిగిన మండల సర్వసభ్య సమీక్షా సమావేశానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా మండలంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలును అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసి ప్రజల సమస్యలను పరిష్కరించాలన్నారు. ముఖ్యంగా అధికారులు తమ విధుల పట్లదృష్టి సారించిఅంకిత భావంతో పనిచేసి ప్రజాసమస్యలు పరిష్కరించడంలో నిర్లక్ష్యాన్ని విడనడాలన్నారు.నియోజక వర్గంలో మౌలికవసతులు కల్పనకు తనవంతుకృషి చేస్తానన్నారు.గ్రామాల్లో త్రాగు నీరు,రోడ్లు, మురుగునీటి కాలువలు,వీధి దీపాల సమస్యలుతలెత్తకుండా ప్రజలు అసౌకర్యనికి గురికాకుండా చూడాలన్నారు. సభలో మిషన్ భగీరథ నీటి సప్లై, పనుల అసంపూర్తిగా ఉన్నాయని ఎంపీటీసీ శ్రీరాంరెడ్డి అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వివిధ శాఖల అధికారులు తమ శాఖలకు చెందిన నివేదికలను చదివి వినిపించారు.

**గ్రామపంచాయితీ సర్పంచులకు ఘన సన్మానం**

మండలంలోని గ్రామపంచాయితీ సర్పంచుల పదవి కాలం జనవరి 31నాటికి ముగుస్తుండడంతో చివరి జనరల్ బాడీ కావడంతో సమావేశంలో పాల్గొన్న గ్రామ పంచాయితీ సర్పంచులు, పూలమాలలతో శాలువాలతో ఎంపిటిసిలను అధికారులు పూలమాలలు వేసి శాలువా కప్పి సన్మానించారు. గత ఐదు సంవత్సరాలుగా ప్రజాసేవలోనిమగ్నమైన సర్పంచులు తమశక్తి వంచన లేకుండా గ్రామాల అభివృద్ధికి పాటుపడ్డారని కొనియాడారు. అనంతరం ఎంపీపీ, వైస్ ఎంపీపీలతో కలిసి సర్పంచులు, ఎంపీటసీలు, అధికారులను సన్మానించారు.



# సమగ్ర వ్యవసాయ విధానం పాటించినట్లయితే అధిక లాభాలు పొందవచ్చు

**గరిడేపల్లి అక్షిత న్యూస్.**






కృషి విజ్ఞాన కేంద్రం గడ్డిపల్లిలో ఈ రోజు కిసాన్ మేళా మరియు వ్యవసాయ ప్రదర్శన ఏర్పాటు చేసినట్టు కేవీకే ఇంఛార్జి ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ శ్రీ డి నరేశ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డాఎ యం మల్లా రెడ్డి, అసోసియేట్ డైరెక్టర్ ఆఫ్ రీసెర్చ్, ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా కేంద్రం, పాలెం వారు ముఖ్య అతిథిగా పాల్గొని వ్యవసాయ ప్రదర్శనను ప్రారంభించి వివిధ కంపెనీలు, విద్యార్థులు ఏర్పాటు చేసినవి తిలకించారు. తదుపరి వారు మాట్లాడుతూ రైతులు అందరూ కేవలం ఒకే పంటపై ఆధారపడకుండా వివిధ వాణిజ్య పంటలు వేసుకున్నట్లైతే అధిక ఆదాయం పొందాడని ఆస్కారం ఉంటుందని అన్నారు. అలాగే హానికరమైన పురుగు మందులను తక్కువగా పిచికారి చేసినట్లైతే పర్యావరణంలోని మిత్ర పురుగులను కాపాడుకోవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో కేవీకే ఇంఛార్జి ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ డి నరేశ్ కేవీకే లో రైతుల కోసం చేపట్టే వివిధ కార్యక్రమాల గురించి ప్రత్తిలో వచ్చిన నూతన విధనమైన అధిక సాంద్రత పద్ధతి గురించి తెలిపారు. ఈ కార్యక్రమంలో డాఎ యస్ ఉషారాణి, ఐ సి ఏ ఆర్ –సి ఐ సి ఆర్, కోయంబతూర్ వారు పాల్గొని ప్రత్తిలో అధిక సాంద్రత పద్ధతి, తద్వారా రైతులకు కలిగే ఉపయోగాల గురించి తెలిపారు. ఈ కార్యక్రమంలో డాఎ యం స్నేహలత ఎస్ ఏ ఐ ఆర్ డి,కేవీకే సెక్రటరీ వారు పాల్గొని కేవీకే శాస్త్రవేత్తలు రైతుల కోసం చేసే శిక్షణ కార్యక్రమాల గురించి విచ్చేసిన రైతులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాఎ బి పద్మజ ప్రిన్సిపల్ సైంటిస్ట్, వీడ్ సైన్స్, పీ జే టీ ఎస్ ఏ యూ వారు వరిలో కలుపు నివారణకు ఉపయోగించ వలసిన నూతన కలుపు మందుల గురించి తెలిపారు. తదుపరి అధిక సాంద్రత పద్ధతి ద్వారా ప్రత్తి సాగు చేసిన రైతులు వారి యొక్క అనుభవాలను తెలిపారు. ఈ కార్యక్రమంలో డా ఎఎ వి శ్రీధర్, శాస్త్రవేత్త, కేవీకే కంపసాగర్, శ్రీ యస్ వీర కుమార్ ఏడి, సెరికల్చర్, కెవికె శాస్త్రవేత్తలు సిహెచ్ నరేశ్, డి ఆదర్శ్, ఏ కిరణ్, డాఎ టీ మాధురి, యన్ సుగంధి, ప్రోగ్రామ్ అసిస్టెంట్ నరేష్, శ్రీ పి శంకర్రావు దేశీ ఫెసిలిటేటర్, డాఎ ఏ మనోహర్ రావు, ఉద్యాన శాస్త్రవేత్త మల్లారెడ్డి యూనివర్సిటీ, డాఎ ఎ శివశంకర్ శాస్త్రవేత్త మల్లారెడ్డి యూనివర్సిటీ, డాఎ వి గోగిరెడ్డి అసిస్టెంట్ ప్రొఫెసర్, లయోలా అకాడమీ, శ్రీ ప్రదీప్ కుమార్, రీజినల్ మేనేజర్ రాశీ సీడ్స్, వివిధ కంపెనీల నుంచి విచ్చేసిన అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే బిఎల్ఆర్ కు అభినందనల వెల్లువ





**వేములపల్లి, అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడ శాసన సభ్యుడుగా ఎన్నికై మొట్టమొదటిసారిగా వేములపల్లి మండల సర్వసభ్య సమీక్షా సమావేశంలో పాల్గొనేందుకు వచ్చిన బత్తుల లక్ష్మారెడ్డిని అధికారులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు బిఎల్అర్ బ్రదర్స్ అభినందనలతో ముంచెత్తారు. ఎమ్మెల్యే బిఎల్ఆర్ కు నోటు పుస్తకాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి, వీర్లపాలెం గ్రామ పంచాయితీ సర్పంచ్ చల్లా అంజిరెడ్డి, ఎంపిపి పుట్టల సునీత కృపయ్య, జడ్పీటీసీ ఇరుగు మంగమ్మ వెంకటయ్య, వైస్ ఎంపిపి పాదూరి గోవర్ధని శశిధర్ రెడ్డి, ఎంపిటిసిలు పల్లా వీరయ్య చలబట్ల చైతన్య ప్రణీత్ రెడ్డి, నుస్ర త్, నాయకులు బుసిరెడ్డి వెంకట్ రెడ్డి, బీరవోలు సతీష్ రెడ్డి, వలంపట్ల ఝాన్సీ ప్రవీణ్, గంజి శ్రీనివాస్, పుట్టల శ్రీనివాస్, వెంకన్న, గురువయ్య, పల్లా వెంకటయ్య, నవీద్, చంటి తదితరులు పాల్గొన్నారు.

# పదలో అండగా నిలిచిన ఎన్ఎస్ బిఆర్ ఫౌండేషన్

## మృతుని కుటుంబానికి రూ.25 వేలు ఆర్థిక సహాయం

## 150మందికి భోజన సదుపాయం





**వేములపల్లి, అక్షిత ప్రతినిధి :**

అపదస మయంలో ఆపన్నహస్తం అందించి అందరికి అసరా అండగా ఉండి అభాగ్యుల కుటుంబాల్లో ఆనందంకోసం కృషి చేస్తున్న వేములపల్లి మండలం మొల్కపట్నం గ్రామంలోని ఎన్ఎస్ బిఆర్ ఫౌండేషన్ అందరి అభినందనలు పొందుతుంది. మొల్కపట్నం గ్రామ పంచాయితీ సర్పంచ్, బిఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు నామిరెడ్డి కరుణాకర్ రెడ్డి తన తల్లదండ్రుల పట్ల గౌరవం గ్రామ ప్రజలపై ఉన్న ప్రేమతో ఎన్ఎస్ బిఆర్ ఫౌండేషన్ ను స్థాపించి గ్రామపంచాయితీ పరిధిలో ఆపదలో ఉన్నటువంటి ప్రతిఒక్కరికీ నేనున్నానని అవసరమైన ఆర్థిక సహాయం అందిస్తూ అండగా ఉంటానని అభయం ఇస్తున్నారు. తాజాగా రోడ్డు ప్రమాదంలో మృతచెందిన బారి జగన్ కుటుంబానికి ఎన్ఎస్ బిఆర్ ఎన్ఎస్ బిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కరుణమయుడైన నామిరెడ్డి కరుణాకర్ రెడ్డి రూ.25 వేలు నగదు ఆర్థిక సహాయం అందించి ఆసరాగా నిలిచారు. అంతే కాకుండా మృతుడు భారీ జగన్ అంత్యక్రియలకు హాజరైన బంధువులు, కుటుంబభ్యులకు 150మందికి అవసరమైన భోజన సదుపాయం కల్పించారు. అపద సమయంలో అండగా ఉండి అదుకుంటున్న మనసున్న మారాజు మా గ్రామ పంచాయితీ సర్పంచ్ నామిరెడ్డి కరుణాకర్ రెడ్డి అని గ్రామస్తులు ప్రశంసల జల్లులు కురిపిస్తున్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ ఎస్ పార్టీ నాయకులు పేరాల కృపాకర్ రావు, పందుల జానకి రాములు, భారీ లింగయ్య, పందుల రమణయ్య, సోమన బోయిన సైదులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్ష కార్యధర్శుల ఎన్నిక

## -అధ్యక్షునిగా కస్తాల సత్యనారాయణ, కార్యదర్శిగా మోదుగు వేలాద్రి



**ఖమ్మం/ అక్షిత బ్యూరో :**

తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం ఖమ్మం జిల్లా కార్యవర్గం సమావేశమై టిజివో నూతన కమిటి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షునిగా కస్తాల సత్యనారాయణ కార్యదర్శిగా మోదుగు వేలాద్రి అసోసియేట్ అధ్యక్షుడిగా వాసిరెడ్డి శ్రీనివాస్ ఎన్నికైనారు. 9 మంది ఉపాధ్యక్షులుగా 9 మంది జాయింట్ సెక్రటరీలుగా ఎన్నికైనారు. కార్యవర్గ సభ్యులందరు అధికారులంతా నూతనంగా ఏర్పడిన ప్రభుత్వానికి సహకరించి రాష్ట్ర అభివృద్ధి లో ముందుంచాలని ఆకాంక్షించారు. టీజీవో నూతన కమిటికి ఖమ్మం జిల్లా టిఎన్జీవోస్ నాయకులు కొనిదెన శ్రీనివాస్ గుంటుపల్లి శ్రీనివాస్ శ్రీధర్ సింగ్ ప్రసన్న కుమార్ వెంకటరావు నూతన కార్యవర్గానికి అభినందనలు తెలియజేశారు.

# సెల్ ఫోన్లు పోగొట్టుకున్న ఐదుగురికి అందించిన ఇన్స్పెక్టర్ రాఘవేంద్ర

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో సెల్ ఫోన్లు పోగొట్టుకున్న ఐదుగురు వ్యక్తులకు శనివారం ఇన్స్పెక్టర్ పి. రాఘవేంద్ర అందించారు. ఐదుగురు వ్యక్తులు సెల్ ఫోన్లు పోగానే పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. సిఇఐఆర్ విధానం పోయిన సేల్స్ ఆచూకీ కనుగొని రికవరీ చేసి వెంటనే బాధితులకు అందజేశారు. ఫోన్లు పోగానే ఫిర్యాదు చేస్తే రికవరీ సాధ్యమవుతుందని ఇన్స్పెక్టర్ రాఘవేంద్ర అన్నారు.



# తెలంగాణలో కొత్త రేషన్ కార్డుల జారీపై పౌర సరఫరాల శాఖ కీలక ప్రకటన..!

**హైదరాబాద్:**

తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులను ఈనెల 28 నుంచి ఇచ్చేందుకు కసరత్తు మొదలుపెట్టిందని వస్తున్న వార్తలపై తాజాగా పౌరసరఫరాల శాఖ ఉన్నతాధికారులు క్లారిటీ ఇచ్చారు. సోషల్ మీడియాలో ఇతర ప్రచార మాధ్యమాల్లో రేషన్ కార్డుల జారిపై ప్రభుత్వం నిర్ణయం తీసుకుంద అనే అంశాన్ని ఖండించారు అధికారులు. అసలు ఎందుకు ఇలా చేస్తున్నారో ఎవరు ఇలా చేస్తున్నారు తమకు తెలియడం లేదని తలబాదుకుంటున్నారు. తమకు ఉదయం నుంచి కార్యాలయానికి వందలాది ఫోన్లు వస్తున్నాయని అధికారులు ఆశ్చర్యపోయారు. ఉన్నతాధికారుల తమకు ప్రభుత్వం నుంచి ఎలాంటి ప్రతిపాదన రాలేదని స్పష్టం చేశారు. ఈనెల 12వ తేదీన పౌరసరఫరా శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి నిర్వహించిన సమీక్ష సమావేశంలో కూడా కొత్త రేషన్ కార్డుల పంపిణీ పెండింగ్ రేషన్ కార్డులపై నిర్ణయం ప్రభుత్వం ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని చెప్పారు. సీఎం రేవంత్ రెడ్డి తో అలాగే మంత్రివర్గ సమావేశంలో చర్చించి నిర్ణయం ప్రకటిస్తామని స్పష్టం చేశారు. విషయాన్ని అధికారులు కూడా ధృవీకరించారు. తమకు మంత్రి నుంచి ఎలాంటి ఆదేశాలు రాలేదని వెల్లడించారు ఉన్నతాధికారులు. ప్రభుత్వం నుంచి ఏమైనా అధికారిక సమాచారం వస్తే తామే వెల్లడిస్తామని.. తమకు ప్రభుత్వం నుంచి ఎలాంటి ఆదేశాలు రాలేదన్నారు. వాట్సాప్ లేదా ఇతర సామాజిక మాధ్యమాల్లో వచ్చిన వాటికి తాము ఏమీ సమాధానం చెప్పలేదా చెప్పలేమని అధికారులు వెల్లడించారు. ముఖ్యంగా కొత్త రేషన్ కార్డుల గురించి వస్తున్న రూమర్స్ ను ప్రజలు అసలు నమ్మవద్దని సూచించారు.

# హాస్టల్ విద్యార్థులకు రగ్గులు ఇవ్వాలి...ఎస్ఎఫ్ఐ నాయకులు




**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

హాస్టల్ విద్యార్థులకు చలికి తట్టుకునే రగ్గులు అందించాలని ఎస్సి హాస్టల్ న్యూ అడ్మిషన్ విద్యార్థులకు నోటు పుస్తకాలు దుప్పట్లు ఇవ్వాలనిఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకారపు నరేష్ ఖమ్మంపాటీ శంకర్ డిమాండ్ చేశారు. హాస్టల్లో చదువుకున్న విద్యార్థులకు చలికి తట్టుకునే రగ్గులు ఇవ్వాలని ఎస్సీ హాస్టల్ లో కొత్తగా వచ్చిన విద్యార్థులకు దుప్పట్లు నోటు పుస్తకాలు ఇవ్వాలని ఎస్ఎఫ్ఐ మిర్యాలగూడ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ఎఎస్ డబ్లుఓ వెంకటకృష్ణకు శనివారం వినతిపత్రం సమర్పించారు. అనంతరం ఎస్ఎఫ్ఐ నల్గొండ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆకారపు నరేష్, ఖమ్మంపాటీ శంకర్ మాట్లాడుతూ నూతన విద్యా సంవత్సరం ప్రారంభమై 6 నెలలు గడుస్తున్నా కూడా నిరుపేద కుటుంబాల నుంచి చదువుకుంటున్న ఎస్సీ హాస్టల్ విద్యార్థులకు నోట్ పుస్తకాలు, దుప్పట్లు ఇవ్వకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు. చలికాలంలో విద్యార్థులు చలికి వణుకుతున్న ఇప్పటివరకు హాస్టళ్లకు ప్రభుత్వం ప్రభుత్వ అధికారులు చలికి తట్టుకునే రగులు ఇవ్వకపోవడం అన్యాయమన్నారు. పేద విద్యార్థుల పట్ల సవతీ తల్లి ప్రేమ చూపించకుండా తక్షణమే ప్రభుత్వం నుంచి రావాల్సిన నోటు పుస్తకాలు, దుప్పట్లు, రగ్గులను పంపిణీ చేయాలని కోరారు లేనిపక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మిర్యాలగూడ డివిజన్ కార్యదర్శి కుర్ర సైదానాయక్, జిల్లా కమిటీ సభ్యులు జగన్ వీరన్న, మిర్యాలగూడ మండల కార్యదర్శి మనీనాయక్, నాయకులు శ్రీకాంత్, దత్తు, జగన్, నాగ, పుష్ప, తరుణ్ పాల్గొన్నారు.

# రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ కమిటీ ఎన్నిక.

## మండల అధ్యక్షులుగా రణబోతు ప్రభాకర్ రెడ్డి.

## ప్రధాన కార్యదర్శిగా ఎలక సైదిరెడ్డి

**గరిడేపల్లి అక్షిత న్యూస్.**



గరిడేపల్లి మండలం తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ నూతన కమిటీ ఎన్నికలు ఈరోజు గరిడేపల్లి మండల కేంద్రంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సిరికొండ అనిల్ కుమార్ హాజరైనారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బడులలో అందించడానికి ఉపాధ్యాయ సమస్యల పట్ల పోరాటం చేయడంలో సంఘం సభ్యులు క్రియాశీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు. సంగం మండల మహాసభ పూర్తయిన తర్వాత నూతన కార్యవర్గం ఎన్నిక కావడం జరిగింది ఎన్నికలకు ఎన్నికల అధికారిగా జిల్లా కార్యదర్శి రణబోద రవీందర్ ఎన్నికల పరిశీలకులు గా జిల్లా కార్యదర్శి దామోదర్ హాజరైనారు. మండల కార్యవర్గం మండల అధ్యక్షునిగా రణబోతు ప్రభాకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా ఎలక సైదిరెడ్డి, ఉపాధ్యక్షులుగా నాగార్జునపు రామలింగా చారి, వెన్న శైలజ లను కోశాధికారిగా భూసా వెంకటేశ్వర్లు లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంఘం సీనియర్ నాయకులు వెంకటేశ్వర్లు బాలసాదిరెడ్డి రాంబాబు, విశ్రాంత ఉపాధ్యాయులు రామస్వామి వెంకటేశ్వర్లు, సంఘం కార్యకర్తలు సైదులు, నాగేశ్వరరావు, వెంకటరెడ్డి, రవీందర్ నాయక్, బాలు దాక్యా, వీరస్వామి, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# కరోనా నివారణకు చర్యలు తీసుకోవాలి

## డిప్యూటీ డీఎంఅండ్ హెచ్ఓకు

## బిజెపి నేతల బిజేపి నేతలు

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

విజృంభిస్తున్న కరోనా మహమ్మారి ముందస్తు నివారణ చర్యలు చేపట్టాలని శనివారం మిర్యాలగూడ డిప్యూటీ డిఎంఅండ్ హెచ్ఓ కార్యాలయంలో బిజెపి దళిత, గిరిజన మోర్చా ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించారు. ఇందులో భాగంగా కరోనా మహమ్మారి రెండవసారి విజృంభిస్తున్న తరుణంలో చేపట్టవలసిన ముందస్తు చర్యల్లో భాగంగా అన్ని గ్రామపంచాయతీలలో ఆశ వర్కర్లకు నియోజకవర్గంలోని పిహెచ్సిలకు ఆదేశాలు జారీ చేసి రోగులకు అవసరమైన కరోనా కిట్లు, మందులు తదితర సామాగ్రిని ఏర్పాటు చేయడం నియోజకవర్గ ప్రజలకు అప్రమత్తంగా ఉండేటట్లు ఆదేశాలు జారీ చేయమని సూచించారు. కార్యక్రమంలో బిజెపి దళిత మోర్చా స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ పరంగి శ్యామ్ ,గిరిజన మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి డి.రాజశేఖర్, గిరిజన మోర్చా మండల అధ్యక్షుడు డి.రమేష్ నాయక్, బిజెపి మండల కార్యదర్శి ఎం.విజయ్ కుమార్, సోషల్ మీడియా ఇన్చార్జ్ కె.సుబ్రహ్మణ్యం, మాజీ మండల అధ్యక్షుడు మలికంటి సైదయ్య, టీ.కిషన్, టీ.లింగానాయక్, టీ.ప్రసాద్, ఎం.సైదా, బీ.బాలు పాల్గొన్నారు.



# క్రీడలతో మానసిక ఉల్లాసం





## 67వ, స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియాలో మెరిసిన

## ఎస్ ఆర్ విద్యార్థులు

## పుట్టల శ్రీనివాస్

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

విద్యార్థుల్లో క్రీడా నైపుణ్యం పెంపొందించుటకు రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన 67వ, స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా క్రీడలలో అండర్ 14 విభాగంలో, తైకోండోలో, స్థానిక ఎస్ ఆర్ పాఠశాల చెందిన విద్యార్థిని మైరా కుల్సుమ్ స్వర్ణ పథకం సాధించారు. మరియు బ్యాట్మెంటన్ లో ఆకుల వైష్ణవి స్వర్ణ పథకం సాధించి జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక అయ్యారు. ఈ సందర్భంగా ఆ పాఠశాలల డైరెక్టర్ ఎ. సంతోష్ రెడ్డి , చీఫ్ జోనల్ ఇంచార్జ్ మనోజ్ కుమార్, జోనల్ మేనేజర్ రమణ , జోనల్ ఇంచార్జ్ ఎస్ ఎల్ రణధీర్ లు విద్యార్థులను అభినందించారు. సందర్భంగా ఆ పాఠశాల ప్రిన్సిపల్ పుట్టల శ్రీనివాస్ మాట్లాడుతూ క్రీడలు విద్యార్థులకు మానసి ఉల్లాసాన్ని కలిగించి స్నేహభావాన్ని పెంపొందిస్తాయని అన్నారు. విద్యార్థులు క్రీడల్లో గెలుపొందిన పతకాలను మరియు మెమెంటోలను అందించి అభినందించి శు భాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా విద్యార్థులలోని ప్రతిభను గుర్తించి ప్రోత్సహించిన విద్యార్థుల యొక్క తల్లిదండ్రులను కూడా అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సరస్వతి, రమేష్, విజయలక్ష్మి, రామకృష్ణ,రఫీ ,లతీఫ్ ,శ్రావణి ,అజ్గార్, అశోక్ కుమార్, వాణి, వసంత, నేహ, రమ్య నాగలక్ష్మి, అరుణ, సుధ, శిరీష, అనిత, శోభ రాణి, శిరీష మరియు వ్యాయామ ఉపాధ్యాయులు దుర్గ ప్రసాద్ పాల్గొన్నారు.

# క్రైస్తవ్యం మంచి మార్గం

## ఎస్ ఆర్ పాఠశాలలో సెమీ క్రిస్మస్ వేడుకలు

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**








క్రైస్తవులు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకునే క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని స్థానిక ఎస్సార్ పాఠశాలలో సెమీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. బంగారుగడ్డ బాప్టిస్ట్ చర్చి అధ్యక్షులు పిఆర్ ఎలీషా పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. క్రైస్తవ్యం అనేది మనిషికి ఒక మంచి మార్గమని అన్నారు. అదేవిధంగా మిర్యాలగూడ మాజీ జెడ్పిటిసి దోసపాటి శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులు ఉపాధ్యాయుల మాటలు గైకొని సన్మార్గంలో నడిచి దేవుడు మెచ్చే విధంగా వినయ విధేయతతో మెలిగి దేశానికి ఉపయోగపడే భావి భారత పౌరులుగా ఎదగాలని అన్నారు. అనంతరం ఆ పాఠశాల ప్రిన్సిపల్ పుట్టల శ్రీనివాస్ మాట్లాడుతూ భారతదేశం సర్వమత సమ్మేళనం అని కొనియాడారు. అదేవిధంగా క్రిస్మస్ ప్రాధాన్యతను తెలియజేస్తూ, విద్యార్థులు చిన్నతనం నుండే మంచి ప్రవర్తన కలిగి తల్లిదండ్రులను, ఉపాధ్యాయులను గౌరవించి జాతి గర్వించే విద్యార్థులుగా ఎదగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో కొవ్వొత్తులు వెలిగించి కేక్ కట్ చేసి క్రిస్మస్ సంబరాలను ఘనంగా నిర్వహించారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సరస్వతి, రమేష్, విజయలక్ష్మి, రామకృష్ణ, రఫీ, లతీఫ్, శ్రావణి, అజ్గార్, అశోక్ కుమార్, వాణి,వసంత ,నేహ, రమ్య, నాగలక్ష్మి, అరుణ, సుధ, శిరీష ,అనిత, శోభ రాణి, శిరీష మరియు వ్యాయామ ఉపాధ్యాయులు దుర్గా ప్రసాద్, పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి...వడగండ్ల వాన, పంట నష్టపరిహారం, రుణమాఫీ గురించి...

## బేజాడి బీరప్ప జనగామ నియోజకవర్గం...




**జనగామ, అక్షిత ప్రతినిధి:**

పెండింగ్ లో ఉన్న వడగళ్ల వాన పంట నష్ట పరిహారం తక్షణం విడుదల, రైతు రుణమాఫీ గురించి... పై విషయాలు సారం తమరికి నమస్కరించి రాయునది... ముందుగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టినందుకు మీకు శుభాకాంక్షలు....రాష్ట్రంలో ఎత్తయిన మెట్ట ప్రాంతం జనగామ నియోజకవర్గం, గడిచిన మార్చ్, ఏప్రిల్ నెలలో కురిసిన భారీ వడగండ్ల వర్షానికి విపరీతమైన వరి పంట నష్టం జనగామ ప్రాంతంలో వాటిల్లింది, స్థానిక వ్యవసాయ అధికారుల లెక్కల ప్రకారం 60 వేల ఎకరాల్లో పంట నష్టం జరిగింది, నాటి ప్రభుత్వం ఎకరానికి పదివేల చొప్పున పంట నష్టపరిహారం మంజూరు చేసినప్పటికీ, జిల్లా కలెక్టర్ వద్ద నేటికి పెండింగ్లో ఉండటం వలన నేటికీ రైతుల ఖాతాలో జమ కాలేదు, నర్మెట , బచ్చన్నపేట, మద్దూరు, దూల్మిట్ట జనగామ రూరల్, చేర్యాల మండలాల్లో విపరీతమైన నష్టం వాటిల్లింది,ఆరుకాలం శ్రమించిన రైతు కష్టం మీకు తెలియంది కాదు, తక్షణం ఈ నిధులు విడుదల చేపించి ఈ ప్రాంత రైతాంగం పై ప్రకృతి ప్రకోపం చూపిన, పాలకులు కరుణ చూపి ఆదుకోవాలని కోరుకుంటున్నాను.అదేవిధంగా రైతాంగానికి పూర్తిస్థాయిలో రైతు రుణమాఫీ విడుదల కాలేదు , గత ప్రభుత్వం లక్ష రూపాయల వరకు రుణమాఫీ హామీ పూర్తిస్థాయిలో జరగలేదు, పత్రికలలో వచ్చిన వివరాల ప్రకారం రుణమాఫీ కి సంబంధించిన నిధులు వివిధ కలెక్టర్ల ద్వారా బ్యాంకు అధికారులకు జారీ చేయబడినప్పటికీ అధిక సంఖ్యలో రైతులకు మాత్రం ఇప్పటివరకు రుణమాఫీ జరగలేదు. ప్రజా అవసరాలు తెలిసిన నాయకుడిగా ప్రజాస్వామ్య బద్ధ పాలన అందిస్తారని, ప్రజా అవసరాలు తీరుస్తారని ప్రజా ప్రయోజనార్థం జనగామ రైతాంగాన్ని ఆదుకుంటారని ఆశిస్తూ..! జనగామ నియోజకవర్గం రైతుల తరపున బేజాడి బీరప్ప ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

# ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు ఎంపీపీ పోకల శ్రీవిద్య రాజు



**అక్షిత న్యూస్ మాడుగుల పల్లి :**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందిస్తున్న క్రిస్మస్ కానుకను క్రైస్తవులు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ పోకల శ్రీవిద్య రాజు అన్నారు శనివారం మండల పరిధిలోని కుక్కడం గ్రామంలో గల చర్చిలో ఏర్పాటు చేసిన సెమీ క్రిస్మస్ దుస్తులను క్రైస్తవులకు ప్రభుత్వం అందించిన కానుకను అందించారు ఈ కార్యక్రమంలో తహసిల్దార్ షేక్ జమిరుద్దీన్, మండల అభివృద్ధి అధికారి దండ జితేందర్ రెడ్డి,సీనియర్ అసిస్టెంట్ రేణుక,సర్పంచ్ అలుగుబెల్లి గోవిందరెడ్డి, ఎంపిటిసి బట్టు రాధ,సింగిల్ విండో డైరెక్టర్ బట్టు మాధవరెడ్డి, పోకల రాజు, మాజీ ఎంపిటిసి పుట్ట పద్మ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యలపై పోరాడుదాం



**నల్గొండ, అక్షిత ప్రతినిధి :**

నిత్యం ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాడుదామని సమస్యలు పరిష్కారమయ్యే వరకు ఉద్యమాలు నిర్వహిద్దామని సిపిఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి అన్నారు ఈరోజు నల్లగొండ మండల కమిటీ సమావేశం దొడ్డి కొమరయ్య భవనంలో జరిగింది. ఈ సందర్భంగా సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వ ఆస్తులను ప్రైవేటు వ్యక్తులకు దారాదత్తం చేసిందని నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించలేదని పార్లమెంట్లో మాట్లాడేందుకు ప్రయత్నించిన ఎంపీలను సస్పెండ్ చేస్తూ బయటికి గెంటి వేస్తున్నారని అప్రజా స్వామికంగా కేంద్ర ప్రభుత్వం వివరిస్తుందని అన్నారు రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికైన నూతన ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయాలని అప్పుల కుప్ప అంటూ వాగ్దానాల నుండి దాటవేయుటకు ప్రయత్నించడం సరికాదని వెంటనే రైతు బంధు వేయాలని నల్లగొండ జిల్లా ఎస్ఎల్బీసీ సొరంగ మార్గానికి నిధులు కేటాయింపు చేయుటకు ప్రయత్నం చేయాలని నల్లగొండ మండలంలో ప్రతి గ్రామానికి సాగునీరు అందించుటకు ప్రయత్నించాలని కోరారు. ఉచిత బస్సు ప్రయాణం అన్నారు.

# "మిర్యాల" ప్రగతికి కృషి...బిఎల్ఆర్



**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

నల్గొండ జిల్లా ప్రజా పరిషత్ హాలులో శనివారం జరిగిన జిల్లా పరిషత్ సర్వ సభ్య సమావేశంలో పాల్గొన్న మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ జిల్లా ప్రజా పరిషత్ వివిధ శాఖల అధికారులతో మాట్లాడి మిర్యాలగూడ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ సిఇఓ ప్రేమ్ కరణ్ రెడ్డి వివిధ శాఖల అధికారులు, నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం, నాగార్జునసాగర్ శాసనసభ్యులు కుందూరు జైవీర్ రెడ్డి, దేవరకొండ శాసనసభ్యులు బాలు నాయక్, శాసన మండలి సభ్యులు అల్లుబెల్లి నర్సిరెడ్డి, ఎంపీపీలు, జెడ్పీటీసీలు పాల్గొన్నారు.

# గ్రామీణ ప్రాంత అభ్యర్థులకు తీవ్ర నష్టాన్ని కలిగించే జీఓ నెం.46ను రద్దు చేయాలి

## బిసి సంక్షేమ సంఘం కార్యదర్శి లింగంగౌడ్

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

రాష్ట్ర ప్రభుత్వం గత ఏప్రిల్ లో తెచ్చిన జీఓ నంబర్ 46 వల్ల హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ జిల్లా టీఎస్ ఎస్పి అభ్యర్థులకే అధిక మేలు జరుగుతుందని, 50 శాతం ఉద్యోగాలు ఆ జిల్లాల వారికే కేటాయించారని, దీనివల్ల గ్రామీణ ప్రాంత విద్యార్థులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ అన్నారు. ఈ జీఓ వల్ల చాల మంది యువకులు సొంత రాష్ట్రంలోనే స్థానికేతరులుగా ఉండాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. 50 శాతం పోస్టులు కేవలం 3 జిల్లాల వారికే ఇవ్వడం న్యాయం కాదన్నారు. గతంలో మాదిరిగానే నియామకాలు చేపట్టి గ్రామీణ ప్రాంత విద్యార్థులకు న్యాయం చేయాలని సిఎం రేవంత్రెడ్డికి బీసీ సంక్షేమ సంఘం ద్వారా విజ్ఞప్తి చేశారు.



www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
www.aakshitha.com







## కాటుకేట్టిన కండ్లతో కసిగా చూస్తున్న శ్రీముఖి



## ఫోర్బ్స్ మ్యాగజైన్ కవర్ పేజీపై రామ్ చరణ్, ఉపాసన..

టాలీవుడ్ మెగా హీరో రామ్ చరణ్ దంపతులు మరో అరుదైన ఘనత సాధించారు. తాజాగా వీరిద్దరూ ప్రతిష్టాత్మక ఫోర్బ్స్ మ్యాగజైన్ కవర్ పేజీపై దర్శనమిచ్చారు. అయితే ఇప్పటివరకు ఏ టాలీవుడ్ జంట ఇలా ఫోర్బ్స్ మ్యాగజైన్ కవర్ పేజీపై కనిపించలేదు. మొదటిసారి అరుదైన గౌరవాన్ని అందుకున్నారు రామ్ చరణ్ దంపతులు. దీంతో మెగా ఫ్యాన్స్ సంతోషంలో మునిగిపోతున్నారు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన ఫొటోలు సోషల్? మీడియాలో వైరల్?గా మారాయి. ఫోర్బ్స్ మ్యాగజైన్ ఇంటర్వ్యూలో భాగంగా ఈ ఫొటో షూట్ జరుగగా.. సూపర్ కపుల్ అంటూ కవర్ పేజీపై క్యాప్షన్ ఇచ్చారు. ఈ ఫొటోలో పింక్ కలర్ డిజైనర్ డ్రెసుల్లో చరణ్, ఉపాసన ఎంతో అందంగా కనిపిస్తున్నారు. రామ్ చరణ్. ఉపాసనల లవ్ స్టోరీ, వైవాహిక జీవితంలో ఒకరినొకరు ఎలా సపోర్ట్ చేసుకుంటున్నారు. క్లీంకార వారి జీవితంలోకి వచ్చాక ఎలాంటి మార్పులు వచ్చాయి అనేది ఈ ఇంటర్వ్యూలో వెల్లడించారు ఈ మెగా జంట.

## డియర్ దేవా బాక్సాఫీస్‌కి నిప్పటించేశావు

. 'సలార్' సినిమాపై మెగాస్టార్ రివ్యూ

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ ప్రధాన పాత్రలో నటించిన తాజా చిత్రం సలార్ సీజ్ ఫైం 'కేజీయఫ్' ఫేమ్ ప్రశాంత్ నీల్ ఈ సినిమాకు దర్శకత్వం వహించాడు. భారీ అంచనాల నడుమ శుక్రవారం ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఈ సినిమాకు అంతటా పాజిటివ్ రెస్పాన్స్ రావడంతో భారీ ఓపెనింగ్స్ రాబడుతున్నది. దీంతో ప్రభాస్? ఫ్యాన్స్?తో పాటు ప్రేక్షకులు సైతం ఈ సినిమా చూసేందుకు బారులుతీరున్నారు. అయితే ఈ సినిమా చూసిన మెగాస్టార్ చిరంజీవి సలార్‌పై ప్రశంసలు కురిపించాడు.

## సాహసాలు చేయాల్సొచ్చింది..

'

నాలో గతంలో చూడని చాలా కోణాలు 'ఫైటర్' సినిమాలో చూస్తారు. దర్శకుడు సిద్ధార్థ్ ఆనంద్ ఆలోచనా విధానం అద్భుతం. అతను సృష్టించిన పాత్రలు ఆడియన్స్ హృదయాల్లో నిలిచిపోతాయి' అంటున్నది బాలీవుడ్ భామ దీపికా పదుకొణే. హృతిక్‌రోషన్‌తో కలిసి ఆమె నటించిన చిత్రం 'ఫైటర్'. వచ్చేనెల 25న ఈ చిత్రం విడుదల కానుంది. ఈ సందర్భంగా ఇందులోని తన పాత్ర గురించి దీపిక పదుకొణే మాట్లాడింది. 'ఇది వీరోచిత ప్రేమగాధ. ఇందులో కథ రీత్యా సాహసాలు చేయాల్సొచ్చింది. ప్రాణాలమీదకు తెచ్చుకున్న సందర్భాలు కూడా ఉన్నాయి. టీమ్ ఎంతో శ్రద్ధతో తగిన జాగ్రత్తలూ తీసుకోవడంతో ఎటువంటి ప్రమాదాలకు గురికాకుండా బయటకు రాగలిగాం. ఎయిర్‌బేస్‌లో నిజమైన సుఖోయ్, భారతీయ యుద్ధ విమానాలతో సన్నివేశాలు చిత్రీకరించడం జరిగింది. ఈ సినిమా రషెస్ చూశాను. రొమాంచితంగా అనిపించింది. దర్శకుడు అద్భుతంగా తీశాడు. ఇందులో హృతిక్‌తో ఓ బీచ్ సాంగ్ చేశాను. ఆ పాటను మోస్ట్ రొమాంటిక్‌గా చిత్రీకరించాడు దర్శకుడు సిద్దార్థ్. ఒక్కమాటలో చెప్పాలంటే సినిమా చూస్తున్నప్పుడు హాలీవుడ్ సినిమా చూస్తున్న అనుభూతి' అంటూ చెప్పుకొచ్చింది దీపిక.

## ఎన్టీఆర్ అరుదైన ఘనత

అగ్రహీరో ఎన్టీఆర్ 'ఆర్ఆర్ఆర్'తో గ్లోబల్‌స్టార్‌గా అవతరించాడు. తాజాగా ఆయన మరో ఘనతను కూడా సొంతం చేసుకున్నాడు. ఆసియాలో 2023 టాప్ 50లో నిలిచిన నటుల జాబితాను 'ఏషియన్ వీక్లీ' ప్రకటించింది. అందులో 25వ స్థానాన్ని దక్కించుకున్నాడు. ఈ జాబితాలో షారుక్‌ఖాన్ ప్రథమ స్థానంలో నిలవగా, పలువురు బాలీవుడ్ నటులు కూడా ఇందులో చోటు దక్కించుకున్నారు. అయితే, తెలుగు సినిమా నుంచి ఈ జాబితాలో స్థానం సంపాదించుకున్న ఏకైక నటుడు ఎన్టీఆర్ మాత్రమే. 'ఈస్టర్న్ ఐ 2023' పేరిట ఈ జాబితాను విడుదల చేశారు. దీనితోపాటుగా అమెరికన్ మ్యాగజైన్ 'వెరైటీ' ఇటీవల ప్రకటించిన 500మంది అత్యంత ప్రతిభాశీలుర జాబితాలో తారక్, రాజమౌళీలకు చోటు దక్కడం విశేషం. ఇక సినిమాల విషయానికొస్తే ప్రస్తుతం తారక్ 'దేవర' సినిమా చేస్తున్న విషయం తెలిసిందే. కొరటాల శివ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో జాన్వీకపూర్ కథానాయిక. సైఫ్ ఆలీఖాన్ ప్రతినాయకునిగా నటిస్తున్నారు. కొసరాజు హరికృష్ణ నిర్మిస్తున్న ఈ ఫ్రాంచైజ్‌లో తొలిభాగం ఏప్రిల్ 5న విడుదల కానుంది.





# పార్లమెంటు సభ్యులపై సస్పెన్షన్ విధించడం అప్రజాస్వామికం..సిపియం

## పార్లమెంటుపై దాడికి బిజేపి బాధ్యత వహించాలి

### సిపియం ఆధ్వర్యంలో నిరసన

నకిరేకల్ అక్షిత ప్రతినిధి



భారత పార్లమెంటుపై జరిగిన దాడికి వివరణ కోరిన ప్రతిపక్ష పార్లమెంటు సభ్యులు 146 మందిని సస్పెన్షన్ కు గురిచేయడం బిజేపి ప్రభుత్వ నిరంకుష వైకరికి నిదర్శనమని సిపియం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మేక అశోక్ రెడ్డి,జిల్లా కమిటి సభ్యులు జల్లెల పెంటయ్య అన్నారు. ప్రతిపక్ష పార్టీల సస్పెన్షన్ ఎత్తివేయాలని స్థానిక సుభాష్ సెంటర్లో సిపియం ఆధ్వర్యంలో నల్ల బ్యానర్ తో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భారత పార్లమెంటుపై స్మోక్ క్యానర్లతో దాడి చేసి గందరగోళం సృష్టిస్తే దీనికి కారణమైన బిజేపి యంపిని బర్త్ రఫ్ చేయాలని ప్రజాస్వామ్యయుతంగా ప్రశ్నించిన పార్లమెంటు సభ్యుల నోరు నొక్కి ఏకపక్షంగా చట్టాలను అమలు చేస్తూ నియంత పాలన మోడీ ప్రభుత్వం కొనసాగిస్తుందన్నారు. కొత్త పార్లమెంటులో కూడా బద్రతావైఫల్యం డొల్లతనం బయటపడిందన్నారు. అదే నిజంగా ఉగ్రమాదులయుంటే పార్లమెంటు సభ్యుల ప్రాణాలు ఉండేవా అని ప్రశ్నించారు. దాడి చేసిన వారికి బిజేపి యంపి పాసులు ఇచ్చి ఉసిగొల్పాడు కాబట్టే బిజేపి మౌనంగా ఉంటూందని అదే వేరే వారు చేసి ఉంటే దేశంలో పెద్ద అలజడి సృష్టించేది అని అన్నారు. భారత రేజ్లర్లపై లైంగిక వేదింపులకు పాల్పడిన బ్రిష్ బూషన్ లాంటి వారిని కాపాడుకుంటూ ప్రజల పక్షాన మాట్లాడేవారిపై కక్షగట్టడం ఏంటని ప్రశ్నించారు. పార్లమెంటుపై దాడికి కేంద్ర ప్రభుత్వం బాద్యత వహించి హెూంమంత్రి అమీత్ షా రాజీనామ చేయాలని లేని పక్షంలో పోరాటం ఉదృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సిపియం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం,ఐలు జిల్లా కార్యదర్శి మామిడి వెంకట్ రెడ్డి,మండల నాయకులు బోయిని ఆనంద్,గాదె నరేందర్,వైస్ యంపిపి నాగటి ఉపేందర్,కల్లూరి నగేష్,బావండ్లపల్లి బాలరాజు,గొరిగె సోములు,పిట్టల శ్రీనివాస్,గంటేపాక శివ కుమార్,ఎర్ర కాటమయ్య,బావండ్లపల్లి సత్యం, మునికుంట్ల లెనిన్,శానగొండ వెంకటేశ్వర్లు,దోమలపల్లి నర్సింహ్మ,శ్రీకృష్ణ పాల్గొన్నారు.

## ఘనంగా ముక్కోటి ఏకాదశి వేడుకలు



చేర్యాల డిసెంబర్ 23 అక్షిత ప్రతినిధి:

ముక్కోటి ఏకాదశి పర్వదినం సందర్భంగా శనివారం చేర్యాల మండలం నాగపురి గ్రామంలోని వేణుగోపాల స్వామి ఆలయంలో ఆలయ అర్చకులు చక్రవర్తులు, జగన్, నివాసాచార్యులు మరియు సాగరాచార్యులు ఆధ్వర్యంలో ఉత్తర ద్వారం గుండా స్వామివారిని దర్శించుకుని ఘనంగా ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక మండల ఎంపీపీ ఉల్లంపల్లి కర్ణాకర్ గ్రామ సర్పంచ్ బండమీది సంతోష్ కరుణాకర్, మాజీ వైస్ ఎంపీపీ కుందారపు రాములు మరియు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## డీఎస్పీ ని కలిసిన వాస్తవ నేస్తం దినపత్రిక ఎడిటర్



అదిలాబాద్ / అక్షిత బ్యూరో

ఉట్నూర్ డీఎస్పీ ని నాగేందర్ ను వాస్తవ నేస్తం దినపత్రిక ఎడిటర్ ఖమర్, ఉట్నూర్ లోని డిఎస్పీ కార్యాలయంలో యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాన్ని అందజేశారు. శాంతి భద్రతల పరిరక్షణలో తనదైన ముద్ర వేస్తూ, బాధితుల పక్షాన నిలుస్తున్నందుకు డీఎస్పీ సేవలు మరువలేనివని శుభాకాంక్షలు తెలిపారు. డీఎస్పీని కలిసిన వారిలో జర్నలిస్టు ఖాజామొయినోద్దీన్ ఉన్నారు.

## ఘనంగా జాతీయ రైతు దినోత్సవం, సెమీ క్రిస్మస్ వేడుకలు

నకిరేకల్ అక్షిత ప్రతినిధి











నల్గొండ జిల్లా చిట్యాల మున్సిపాలిటీ కేంద్రంలో ఉన్న గ్రీన్ గ్రోవ్ పాఠశాల లో విద్యార్థులు మాజీ ప్రధానమంత్రి వ్యవసాయ మార్పుల కోసం ఉద్యమం చేపట్టిన చౌదరి చరణ్ సింగ్ జన్మదినం సందర్భంగా జాతీయ రైతు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు ఇందులో భాగంగా విద్యార్థులు స్వయంగా వ్యవసాయ క్షేత్రాలకు వెళ్లి రైతు పడుతున్న కష్టాలను నష్టాలను అడిగి తెలుసుకున్నారు అంతే కాకుండా విద్యార్థులు వరి నారు వేసి అలరించారు ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులను ఉద్దేశించి పాఠశాల డైరెక్టర్ జూలకంటి వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ దేశానికి రైతు వెన్నుముక లాంటివాడని రైతు లేకపోతే దేశానికి ఆహారం ఉండదని , ప్రతి ఒక్కరూ విద్యార్థి దశ నుంచే రైతుల యొక్క కష్ట నష్టాలు తెలుసుకొని వాళ్లకు ఏ విధంగా సహాయం సాకారాలు అందించాలో విద్యార్థులకు వివరించారు అనంతరం పాఠశాల ఆవరణలో విద్యార్థినీ విద్యార్థులు వివిధ వేషాధారములు ధరించి క్రీస్తు జన్మదిన వృత్తాంతాన్ని తెలియజేస్తూ సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా. సెమీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ బండి వీణా అనిల్ కుమార్ రెడ్డి, పాఠశాల డైరెక్టర్ జూలకంటి వేణుగోపాల్ రెడ్డి, ఏ ఓ పోల గోవర్ధన్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



## కోదాడ కోర్టు ఆవరణలో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన

### సీసీ రోడ్డు నిర్మాణ పనులు నాణ్యంగా చేపట్టాలి

కోదాడ అక్షిత ప్రతినిధి





కోదాడ కోర్టు ఆవరణలో జిల్లా కలెక్టరేట్ నుండి మంజూరైన సుమారు పది లక్షల నిధులతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులకు కోదాడ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి శ్యాంసుందర్, జూనియర్ సివిల్ అడిషనల్ జడ్జ్ భవ్య శ్రీ లు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిసి రోడ్డు నిర్మాణ పనులను గుత్తేదారులు నాణ్యతతో పనులు పూర్తి చేయాలన్నారు. కోదాడ కోర్టుల అభివృద్ధికి నిధులు మంజూరు కావడం హర్షణీయం అన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి డెలిగేట్ సీనియర్ న్యాయవాది చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి కోదాడ బార్ అసోసియేషన్ అధ్యక్షులు దేవ బత్తిని నాగార్జున,ఉపాధ్యక్షులు గాలి శ్రీనివాస్ నాయుడు, ప్రధాన కార్యదర్శి సాధువు శరత్ బాబు, కోశాధికారి పాషా, బార్ అసోసియేషన్ సభ్యులు సీనియర్ న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

## కోదాడలో ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు...జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే





కోదాడ అక్షిత ప్రతినిధి

కోదాడ లో ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు చర్యలు చేపడతామని జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే అన్నారు. శనివారం కోదాడ పట్టణంలో బస్టాండ్ సెంటర్ లో ట్రాఫిక్ పరిశీలించి మాట్లాడారు. అనంతగిరి రోడ్డులో ట్రాఫిక్ సమస్య ను విలేకరులు ఎస్పీ దృష్టికి తీసుకెళ్లగా తప్పకుండా సమస్యను పరిష్కరిస్తామన్నారు. ట్రాఫిక్ నియంత్రణకు సిబ్బంది అప్రమంతంగా ఉండాలని సూచించారు. ట్రాఫిక్ సిగ్నల్స్ పునరుద్ధీకరణ త్వరలో చేపడతామన్నారు .అనంతరం కోదాడలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పెట్రోల్ బంకును పరిశీలించారు. వినియోగదారులకు నాణ్యమైన పెట్రోలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి ప్రకాష్ సీఐ రాము సిబ్బంది పాల్గొన్నారు.

## కలెక్టర్ ఛాంబర్‌లో ఎమ్మెల్యే పల్లా నిరసన

-తనకు ఆహ్వానం పంపించి కొమ్మూరితో మరోచోట పంపిణి కార్యక్రమం

-ఎలా నిర్వహిస్తారంటూ ఆగ్రహం..

-ఆదేశాలు ఉంటే చూపించాలంటూ

కలెక్టర్ ను నిలదీసిన పల్లా

జనగామ, అక్షిత ప్రతినిధి:





క్రిస్మస్ పండుగ సందర్భంగా గిఫ్టుల పంపిణీలో ప్రొటోకాల్ పాటించడం లేదంటూ కలెక్టర్ ఛాంబర్ లో శనివారం జన గామ బీఆర్ఎస్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి నిరసనచేపట్టారు..తనకు ఆహ్వానం పంపించి కొమ్మూరి ప్రతాప్ రెడ్డితో మరో చోట పంపిణీ కార్యక్రమాన్ని ఎలా నిర్వహి స్తారంటూ ఆగ్రహం చేశారు..కాంగ్రెస్ పార్టీ నేతతో గిఫ్టులు పంపిణీ చేసేలా ఆదేశాలు ఉంటే చూపించాలంటూ పల్లా కలెక్టర్ శివలింగయ్య ను నిలదీశారు..ఈ సందర్భంగా పట్టు విడువని విక్రమార్కుడీలా అరగంట సేపు కలెక్టర్ తో వార్ కొనసాగించారు..ఎట్టకేలకు చివరికి కలెక్టర్ తో కలిసి గిఫ్ట్ పంపిణి కార్యక్రమం నిర్వహించారు.. అనంతరం ఎమ్మెల్యే పల్లా మీడియాతో మాట్లాడారు.. -క్రిస్మస్ పండుగ సందర్భంగా ప్రభుత్వం పేద ప్రజలకే దుస్తులు ఖచ్చితంగా పంపిణి చేయాలి..-కాంగ్రెస్ ఓడిపోయినా అభ్యర్థికి లోబడి మంత్రి గారు వస్తున్నారని మాయమాటలు చెప్పారు..చివరికిప్రోటోకాల్ లేకుండా పేదప్రజలకు అందాల్సిన మొత్తం 950 గిఫ్ట్ ప్యాకెట్లను అధికారులతో కలిసి కాంగ్రెస్ నాయకులు ఔర్ ఔర్ అనుకుంటూ కాంగ్రెస్ కార్యకర్తలకే పంచుకున్నారు..-ఇక్కడికి వచ్చిన వారు కార్యకర్తలు కాదు..ప్రజా ప్రతినిధులతో కలిసి వచ్చాం..-కాంగ్రెస్ వాళ్ళు పేద ప్రజలకు ఇవ్వాలనుకుంటే తమ పార్టీ కార్యాలయం వద్ద ఇవ్వొచ్చు..-కలెక్టర్ గారు ఎస్ఆర్ గార్డెన్ లో కార్యక్రమం ఉందని రెండు రోజులు ముందు సమాచారం అందించారు...-ప్రోటోకల్ ఇవ్వని అధికారుల పై చర్యలు తీసుకుంటాం..-ఈ సంఘటనను అసెంబ్లీ స్పీకర్, చీఫ్ సెక్రటరీ కి దృష్టికి తీసుకవెళ్తాను..-కలెక్టర్ గారితో ప్రశాంతంగా మాట్లాడుతుంటే పోలీసొళ్ళు జులం చూయించాబోయ్యారు..-కలెక్టర్ కి రేపర్సెంటేషన్ చేస్తాం...పోలీస్ వారికి ఒక్కటే చెప్తున్నాం..దొంగలకు సద్దులు మోయకండి..-మా మీద జులం చూపిస్తున్నారు..రూల్స్ ప్రకారం అధికారులు పనిచేయండి..-తెలంగాణ పార్టీ ఉద్యమ పార్టీ..ఎవరికి భయపడని పార్టీ..

## శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ జగదీశ్వర్ గౌడ్ నియామకం పట్ల కాంగ్రెస్ పార్టీ శ్రేణుల హర్షం

శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..

శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కంటే స్టెడ్ ఎమ్మెల్యే జగదీశ్వర్ గౌడ్ ను శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ గా నియమించడం పట్ల మియాపూర్ డివిజన్ పరిధిలోని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేశాయి . పార్టీకీ అంకితభావం తో పని చేసే వారి సేవలను గుర్తించి పదవులు ఇవ్వడం లో కాంగ్రెస్ పార్టీ పారదర్శకంగా వ్యవహరించి జగదీశ్వర్ గౌడ్ ను శేరిలింగంపల్లి నియోజకవర్గ ఇంచార్జి గా నియమించడం పట్ల పార్టీ శ్రేణులు, అభిమానులు ఆనందం వ్యక్తం చేశారు. జగదీశ్వర్ గౌడ్ నివాసంలో ఆయననుకలసి అభినందించారు. ఈ కార్య క్రమంలో లో తాండ్ర రామ్ చందర్ గౌడ్, చింతల సురేష్, రాజు రెడ్డి, రాంబాబు, నవీన్, రవి కుమార్ గౌడ్, ప్రవీణ్, నానీ, శ్రీనివాస్, రాము గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి

కోదాడ అక్షిత ప్రతినిధి

ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోదాడ ఆర్డీవో ఆర్ సూర్యనారాయణ అన్నారు. శనివారం కోదాడ తాసిల్దార్ కార్యాలయం ఆవరణలో కోదాడ పట్టణ పేద క్రైస్తవులకు ప్రభుత్వం సఫరా చేసిన దుస్తులను స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి పంపిణీ చేసి మాట్లాడారు. క్రైస్తవుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. క్రిస్మస్ పండుగను ఘనంగా జరుపుకోవాలన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా వెయ్యి మంది పేద క్రైస్తవులకు ప్రభుత్వం దుస్తులు పంపిణీ చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ సాయి గౌడ, జడ్పిటిసి శేషు కుమారి, వైస్ ఎంపీపీ మల్లెల రాణి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కందుల కోటేశ్వరరావు, జిల్లా అధ్యక్షులు శ్రావణ్ కుమార్ సిసిఓసి కమిటీ ప్రెసిడెంట్ జోసఫ్ రాజు, టౌన్ కమిటీ సెక్రటరీ సురేష్ ప్రభుదాస్ పాల్చూరి, దానియేలు ఆమోస్ అబ్రహం,యోషయా, కౌన్సిలర్లు సామినేని ప్రమీల, గంధం యాదగిరి షాబుద్దీన్, ప్రసన్న కోటిరెడ్డి, కర్రీశివ సుబ్బారావు, కమదన చంద్రరావు లబ్ధిదారులు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.



Edited, Printed, Published & Owned by Mathangi Guruvaiah, Printed at Spoorthi Publication, H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - (T.S.), Published at H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - (T.S.), Editor : Mathangi Guruvaiah, email: akshithatelugudaily@gmail.com, Cell: 9000556444 * RNI NO.APTEL/2011/37073


www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY



# తెలంగాణ దిక్సూచి

ఆదివారం, 24 డిసెంబర్ 2023 పేజీలు : 8

## పోటెత్తిన భక్తులు



వార్త 8లో

## ప్రజా సమస్యల పరిష్కారానికి

# సత్వర చర్యలు చేపట్టాలి

### బండా నరేందర్ రెడ్డి

ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారులు సత్వర చర్యలు తీసుకోవాలని జిల్లా పరిషత్ చైర్మన్ బండా నరేందర్ రెడ్డి తెలిపారు. శనివారం నాడు జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఎమ్మెల్యేలు, జడ్పిటిసిలు, ఎంపీపీలు, జిల్లా అధికారులతో జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు.




వార్త 3లో




## స్మార్ట్ కిడ్జ్ లో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

వార్త 8లో



వార్త 2లో

## మహానుభావుడు పీవీ

### డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

## ఎన్నికల సమయంలో ఇచ్చిన

# వాగ్దానాలు వంద శాతం పూర్తి చేస్తాం



వార్త 2లో



## క్రీస్తు బోధనలు ఆదర్శనీయం

వార్త 8లో



వార్త 5లో

## లోక్అదాలత్... వివాదాలకు చెక్

### జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ, యాదాద్రి-భువనగిరి



## పల్లాను సత్కరించిన నర్మేట ఎంపీపీ, ఎంపీటీసీలు

వార్త 8లో

# ఎన్నికల సమయంలో ఇచ్చిన వాగ్దానాలు వంద శాతం పూర్తి చేస్తాం

## -మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**ఖమ్మం/ అక్షిత బ్యూరో :**

ఎన్నికల సమయంలో ఇచ్చిన వాగ్దానాలు వంద శాతం పూర్తి చేస్తామని రాష్ట్ర రెవిన్యూ హౌజింగ్ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. శనివారం కూసుమంచి మండలం పాలేరు బివి రెడ్డి ఫంక్షన్ హాల్లో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న మంత్రి క్రిస్టమస్ బహుమతుల పంపిణీ చేశారు. పాలేరు నియోజకవర్గంలో కళ్యాణలక్ష్మి/షాదిముబారక్ లబ్ధిదారులకు చెక్కులు విద్యుత్ ప్రమాదంలో మృతిచెందిన వారి సంబంధికులకు ఎక్స్ గ్రేషియా చెక్కుల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యం వచ్చిందని ప్రతి ఒక్కరికి మంచి జరుగుతుందని తెలిపారు. అనేకమంది ఇండ్లు అడుగుతున్నారని ధరణి తో ఇబ్బందులు పడుతున్నారని ఇండ్ల మంత్రిగా రెవిన్యూ మంత్రిగా అందరికి న్యాయం చేస్తామన్నారు. ప్రతి ఇంటికి ఆరు గ్యారెంటీలు తీసుకొని వెళ్లారని ఆయన అన్నారు. హామీ ఇచ్చిన ఆరు గ్యారెంటీ లను తప్పక నెరవేర్చుతామని అన్నారు. అక్రమ కేసులు అన్నింటినీ పరిష్కరిస్తామన్నారు. ఆరు గ్యారెంటీ లను వంద రోజుల్లో పూర్తి చేస్తామని చెప్పామని తెలిపినట్లు ఇప్పటికే రెండు గ్యారంటీలను అమలు చేసినట్లు ఆయన అన్నారు. రెండు మూడు రోజుల్లో తీపి వార్త వింటారని హామీల్లో కొన్ని అమలుచేయనున్నట్లు ఆయన తెలిపారు. గత ప్రభుత్వం ఆరు లక్షల డెబ్బై ఒక్క వేల 734 కోట్ల రూపాయల అప్పులు చేసిందని ఆయన అన్నారు. ఇరవై నాలుగు గంటల కరెంట్ ఇస్తున్నామని చెప్పిన గత ప్రభుత్వం 81 వేల కోట్ల రూపాయల అప్పులు చేసి ఒప్పచెప్పినట్లు మంత్రి అన్నారు. ఎన్ని అప్పులు ఉన్న ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తామని ఆయన అన్నారు. గతంలో ఆగి పోయిన పనులకు సంబంధించి అధికారులకు సూచనలు చేసినట్లు ఆయన తెలిపారు. ఏ ఒక్క అధికారికి డబ్బులు తీసుకుని పోస్టింగ్ లు ఇవ్వమని ప్రజల నుంచి అధికారులు ఒక్క రూపాయి కూడా తీసుకోకుండా పని చేయాలని మంచి పరిపాలన అందించాలని మంత్రి అన్నారు. ప్రజలు కోరుకునే ఇందిరమ్మ రాజ్యం కోసం అధికారులు కలిసికట్టుగా పనిచేయాలన్నారు. క్రిస్మస్ వేడుకల్లో భాగంగా మంత్రి కేక్ కట్ చేశారు. ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం ఆర్డీవో జి గణేష్ ఎస్డీసి ఎం రాజేశ్వరి జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి మహమూది విద్యుత్ శాఖ ఎడిఇ కొక్యా నాయక్ పాలేరు నియోజకవర్గ మండలాల తహశీల్దార్లు ఎంపిడిఓ లు ఎంపిపి లు జెడ్పిటిసిలు సర్పంచ్ లు ప్రజా ప్రతినిధులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మహానుభావుడు పీవీ

## డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క



**న్యూ ఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**

తెలంగాణ భవన్ లో ఘనంగా మాజీ ప్రధాని పి.వి నరసింహారావు వర్ధంతి శనివారం నాడు న్యూఢిల్లీలోని తెలంగాణ భవన్లో మాజీ ప్రధానమంత్రి పీవీ నరసింహారావు 19వ వర్ధంతి కార్యక్రమం ఘనంగా జరిగింది.. తెలంగాణ భవన్ లోని అంబేడ్కర్ ఆడిటోరియంలో రెసిడెంట్ కమిషనర్ డా. గౌరవ్ ఉప్పల్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ముఖ్య అతిథిగా హాజరయ్యి పి.వి నరసింహారావు చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ " పీవీ నరసింహారావు భారత దేశ ప్రధానిగా, దేశ ఆర్థిక వ్యవస్థను గాడిన పెట్టారని అలాంటి పీవీ తెలంగాణలో పుట్టడం గర్వంగా భావిస్తున్నా నన్నారు. చిన్న నాటి నుంచే పీవీకి దేశం అంటే చాలా ప్రేమ అని అదే విధంగా ఆయనకు అనేక భాషలపై మంచి పట్టుందని ఆయన పేర్కొన్నారు. ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా భూసంస్కరణల విషయంలో కీలక నిర్ణయాలు తీసుకున్న మహానుభావుడు పీవీ నరసింహారావు అని అన్నారు. పీవీ నరసింహారావు ఎన్నో గొప్ప సాహస నిర్ణయాలు తీసుకున్నారు అని తెలిపారు. పీవీ పాలనా దక్షత ఇతర రాష్ట్రాలకు ఉదాహరణగా నిలిచిందని, ఆయన పాలనా అనుభవం అందరికీ స్ఫూర్తిదాయకమని, దేశం ఆర్థికంగా, రాజకీయం గా ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొంటున్న సమయంలో ప్రధానిగా పీవీ కీలక భూమిక పోషించారన్నారు. అదే విధంగా పీవీ పాలనా దక్షత అనితర సాధ్యం అని ఆయన చెప్పారు. పీవీ ఆలోచనలను, మార్గాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు భవిష్యత్ తరాలు నడుం బిగించడమే, మనం ఆయనకిచ్చే నిజమైన నివాళి అని" అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ భవన్ అధికారులు పాల్గొన్నారు.

# క్రీస్తు మార్గం అనుసరణీయం

## కుంభం అనిల్ కుమార్ రెడ్డి

**యాదాద్రి భువనగిరి, అక్షిత ప్రతినిధి :**





క్రీస్తు చూపిన మార్గంలో నడుస్తూ త్యాగనిరతితో సమాజానికి మేలు చేయాలని భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. శనివారం నాడు భువనగిరి పట్టణంలోని ఎం.ఎన్.ఆర్. ఫంక్షన్ హాలులో జిల్లా మైనార్టీ శాఖ ఆధ్వర్యంలో క్రిస్మస్ పండుగ సందర్భంగా క్రైస్తవ సోదరులకు దుస్తుల పంపిణీ, విందు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై కేక్ కట్ చేసి క్రైస్తవ సోదరులందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలుపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... క్రీస్తు పుట్టినరోజు త్యాగానికి మారుపేరని, మానవాళి పాపాలను కడిగి వేయాలనే ఉద్దేశంతో ఆయన రక్తం చిందించారని, త్యాగం చేసి మానవాళికి మేలు చేశారని అన్నారు. క్రీస్తు చూపిన అడుగుజాడలలో నడుస్తూ త్యాగనిరతితో సమాజానికి మేలు చేయాలని అన్నారు. క్రిస్మస్ పండుగ సందర్భంగా బహుమతులను ఇచ్చి పేదవారికి మేలు చేయడం కూడా ఇందులో ఒక భాగమని, క్రిస్మస్ పండుగ సేవాభావంతో ఉంటుందని, మంచిని పెం పొందించే క్రిస్మస్ పండుగ సందర్భంగా అందరికి శుభాకాంక్షలు తెలుపుతున్నానని, అందరం కలిసి సమాజానికి మేలు చేసే కార్యక్రమాలను చేపడదామని అన్నారు. అనంతరం క్రైస్తవ సోదరులకు దుస్తుల పంపిణీ, విందు కార్యక్రమాలు జరిగాయి. కార్యక్రమంలో భువనగిరి ఆర్డీవో అమరేందర్, ఎం.పీ.పీ. శ్రీమతి నరాల నిర్మల, జెడ్పిటిసి బీరు మల్లయ్య, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి యాదయ్య, ఎంపీడీవో నరేందర్ రెడ్డి, ప్రజా ప్రతినిధులు, అధికారులు, క్రైస్తవ సోదరులు పాల్గొన్నారు.




# శ్రీకృష్ణ ప్రసాద్ మెమోరియల్ పాఠశాలలో సేమి క్రిస్మస్ వేడుకలు

**ఖమ్మం/ అక్షిత బ్యూరో :**

పోలీస్ హెడ్ క్వార్టర్స్ లోని శ్రీ కృష్ణ ప్రసాద్ మెమోరియల్ పాఠశాలలో సేమి క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాఠశాల విద్యార్థులు మేరీ శాంతా క్లాస్ దేవదూతల వేషధారణలో పలువురిని ఆకట్టుకున్నారు. చిన్నారులు క్రిస్మస్ సందేశాన్ని చాటే పలు నాటికలు కీర్తనలతో సందడి చేశారు. ఈ సందర్భంగా స్కూల్ చైర్ పర్సన్ హృదయ మేనాన్ కేక్ కట్ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం స్కూల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ భిన్నత్వంలో ఏకత్వం కలిగిన భారతదేశానికి ప్రతీకగా సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించామని విద్యార్థులు అన్ని రంగాల్లో పాలుపంచుకుని ఉన్నతస్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. భవిష్యత్తులో ఇలాంటి పండుగలు మరెన్నో జరుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్ శ్రీనివాస్ రాజు పాల్గొన్నారు.



# ప్రజా సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు చేపట్టాలి

## బండా నరేందర్ రెడ్డి

**నల్గొండ, అక్షిత ప్రతినిధి :**

ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారులు సత్వర చర్యలు తీసుకోవాలని జిల్లా పరిషత్ చైర్మన్ బండా నరేందర్ రెడ్డి తెలిపారు. శనివారం నాడు జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఎమ్మెల్యేలు, జడ్పిటిసిలు, ఎంపీపీలు, జిల్లా అధికారులతో జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ, క్షేత్రస్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కారం చూపడంతో పాటు జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి సంక్షేమ పనుల పట్ల అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఆయన తెలిపారు. సమావేశంలో సభ్యులు ప్రోటోకాల్ పాటించడం లేదని, సభ్యులను అధికారులు అగౌరపరుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేయగా.. జిల్లా కలెక్టర్ ఈ విషయంలో ప్రత్యేక చొరవ తీసుకోవాలని అధికారులకు తగిన ఆదేశాలు జారీ చేయాలని చైర్మన్ కోరారు.





ఇన్చార్జి జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ మాట్లాడుతూ, ప్రోటోకాల్ విషయంలో తగు చర్యలు తీసుకుంటామని అన్నారు పౌర సరఫరాల ద్వారా హాస్టళ్లకు, స్కూల్స్కు అందించే బియ్యంను విధిగా తూకం వేసి ఇచ్చేలా తగు చర్యలు తీసుకుంటామన్నారు. ఆర్టీసీ ద్వారా అన్ని ప్రాంతాలలో బస్సులు నడుస్తున్నాయని, అయినా ప్రయాణికుల సౌకర్యార్థం కొత్త బస్సుల కోసం ప్రభుత్వానికి ప్రతిపాదన సమర్పిస్తామని ఆయన తెలిపారు. ఎమ్మెల్సీ నర్సిరెడ్డి మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలలకు సరఫరా చేస్తున్న బియ్యం విధిగా తూకం వేసి ఇచ్చేలా చూడాలన్నారు. దేవరకొండ శాసనసభ్యులు బాలు నాయక్ మాట్లాడుతూ, రేషన్ కార్డులు, పెన్షన్లు, ఇందిరమ్మ ఇండ్లు, ఇతర అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు అన్ని గ్రామసభల ద్వారానే నిర్వహిస్తామని ఆయన తెలిపారు. తండావాసులు విద్యకు దూరమవుతున్నందున వారికి విద్యావ్యవస్థను చేరువ చేసేలా కృషి చేస్తానన్నారు. అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలలో టీచర్ల కొరత ఉన్నందున రాష్ట్ర ప్రభుత్వం విద్యా వ్యవస్థను గాడిలో పెట్టడానికి ముఖ్యమంత్రి అధ్వర్యంలో తగిన చర్యలు తీసుకొని, తక్షణమే డీఎస్సీ ద్వారా టీచర్ పోస్టులను భర్తీ చేస్తామన్నారు. నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం మాట్లాడుతూ, నియోజకవర్గ ప్రాంతంలో పంచాయతీరాజ్, ఆర్ అండ్ బి ఇంజనీర్లు సమన్వయంతో పనిచేసి రోడ్లకు మరమ్మత్తులు చేయాలని తెలిపారు. నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జయ వీర్ రెడ్డి మాట్లాడుతూ, నియోజకవర్గంలో ఇరిగేషన్ శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న పనులకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా ఆయా పనులకు సంబంధించిన పూర్తి వివరాలను తనకు పంపించాలని అధికారులను కోరారు. సమావేశ ంలో మొదటగా పంచాయతీరాజ్ శాఖకు సంబంధి ంచిన రోడ్లు, గ్రామపంచాయతీలలో సిసి రోడ్లు, గ్రామపంచాయతీ బిల్డింగ్స్, పి.హెచ్.సి బిల్డింగ్స్, తదితర పనులపై చర్చించారు. అనంతరం పౌరసరఫరాలు, వ్యవసాయ శాఖ, మార్కెటింగ్ శాఖలపై సమీక్షిస్తూ రైతు రుణమాఫీ, కొత్త రేషన్ కార్డులు, రేషన్ షాప్ డీలర్లు, సిఎంఆర్ డెలివరీ, ధాన్యం సేకరణ, మధ్యాహ్న భోజనానికి బియ్యం సరఫరా పై సుదీర్ఘంగా చర్చించారు. విద్యుత్ సమీక్షలో భాగంగా సబ్ స్టేషన్ ల నిర్వహణ, ట్రాన్స్ఫార్మర్లు, కొత్త కరెంటు స్తంభాల ఏర్పాటు, లో వోల్టేజి సమస్యలు, విద్యుత్ వైర్లు సరి చేయడము, తదితర అంశాలపై చర్చించారు. విద్యా శాఖలో భాగంగా టీచర్ల కొరత, ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలన్నారు. వైద్య ఆరోగ్యశాఖ పై సమీక్షిస్తూ కోవిడ్ 19 తరహాలోనే మళ్లీ మనకు జేఎన్1 కొత్త వైరస్ వస్తుంన్న%శీ%దున ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. అదేవిధంగా కరోనా సమయంలో అయితే ఏ విధంగా మాస్కులు ధరించామో, సోషల్ డిస్టెన్స్ పాటించామో అదే విధంగా స్వీయ నియంత్రణ పాటించాలన్నారు. %జీచీ%-1 వైరస్ సోకి ప్రజలు ఇబ్బంది పడకుండా ఆరోగ్య శాఖ తరపున అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నామని ఆయన తెలిపారు. అందుకు అనుగుణంగా రాపిడ్ కిట్లను, ఆక్సిజన్ సిలిండలను, అవసరమైన ప్రత్యేక వార్డులు, బెడ్లు సిద్ధం చేస్తున్నట్లు అధికారులు వివరించారు. టీఎస్ ఆర్టీసీ ద్వారా పాఠశాలలు, కళాశాలల విద్యార్థుల సమయాలకు అనుగుణంగా బస్సులు నడపాలన్నారు. పశుసంవర్ధక శాఖ, మత్స్యశాఖ పై సమీక్షిస్తూ పశువుల డాక్టర్లు క్షేత్ర స్థాయిలో అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో కొన్ని ప్రాంతాలలో ఎమ్మార్పీ రేట్ల కంటే ఎక్కువ రేట్లకు మద్యం విక్రయిస్తుందన తగిన చర్యలు తీసుకోవాలని ఎక్సైజ్ శాఖ అధికారులకు తెలిపారు. రోడ్లు భవనాల శాఖ ద్వారా రోడ్ల మరమ్మత్తులు, కల్వర్టు, బ్రిడ్జి పనులను వేగంగా పూర్తి చేయాలన్నారు. జిల్లా గ్రామీణ అభివృద్ధి పై చర్చిస్తూ అర్హులైన వృద్ధులకు పెన్షన్స్ సౌకర్యము కల్పించాలన్నారు. అదేవిధంగా సదరం సర్టిఫికెట్ల ద్వారా అర్హుల కంటే అనర్హులు పెన్షన్ పొందుతున్నందున వారిని గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఇరిగేషన్ శాఖ ద్వారా ఆయా ప్రాజెక్టుల పరిధిలో ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ, పునరావాస పనులు వెంటనే పూర్తిచేసేలా ఇంజనీర్లు తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు.సమావేశము చివరలో జిల్లా పరిషత్ కార్యాలయ నిర్వహణ నిమిత్తం 16% సాధారణ నిధుల నుండి కార్యాలయ నిర్వహణ కొరకు ఖర్చు, 15వ ఆర్థిక సంఘం నిధుల నుండి మంజూరు చేయబడిన 39 పనులకు ఆమోదం, ముషంపల్లి, కన్నేకల్ జంక్షన్ వయా ధర్మపురం రహదారి పంచాయతీరాజ్ యాజమాన్యం క్రింద ఉన్న రహదారులను ఆర్ అండ్ బి యాజమాన్యం రహదారులుగా బదిలీ గావించుటకు, జిల్లా పరిషత్ 2వ స్థాయి సంఘం (గ్రామీణ అభివృద్ధి) కి మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, 1వ స్థాయి సంఘం (ప్రణాళిక మరియు ఆర్థికము) కు దేవరకొండ శాసనసభ్యులు బాలు నాయక్, 5వ స్థాయి సంఘం (మహిళా సంక్షేమము) కొరకు మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, 4వ స్థాయి సంఘము (విద్యా మరియు వైద్యం) కొరకు తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్, 6వ స్థాయి సంఘము (సాంఘిక సంక్షేమం) కి నాగార్జునసాగర్ శాసనసభ్యులు కుందూరు జైవీర్ రెడ్డి, 6వ స్థాయి సంఘం (సాంఘిక సంక్షేమం) కు నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం ను సభ్యుల ఏకగ్రీవ తీర్మానం ద్వారా నియమించారు. ఈ సమావేశంలో మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, జిల్లా పరిషత్ సీఈవో ప్రేమ్ కరణ్ రెడ్డి, జిల్లా పరిషత్ డిప్యూటీ చైర్మన్ ఇరిగి పెద్దులు జడ్పిటిసిలు, ఎంపీపీలు, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# దేశ ఖ్యాతిని చాటిన...పీవీ ...సీఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

మాజీ ప్రధానమంత్రి పీవీ నరసింహా రావు కీర్తిని పెంచేలా తెలంగాణ ప్రభుత్వం పని చేస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. పీవీ నరసింహా రావు 19వ వర్ధంతి సందర్భంగా నెక్లెస్ రోడ్డులోని పీవీ ఘాట్ వద్ద రేవంత్ రెడ్డి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ..దేశ కీర్తిని ప్రపంచానికి చాటిన గొప్ప మేధావి పీవీ అని అన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థ ప్రశ్నార్ధకంగా మారినప్పుడు సాహసోపేత నిర్ణయాలు తీసుకున్నారన్నారు. “బంగారాన్ని కుదవ పెట్టి అప్పులు తేవడంపై ఆయన ఒకే మాట చెప్పారు. తెలివైన వాడు సగం ఆస్తిని కుదవపెట్టి అయినా సరే మిగతా ఆస్తిని కాపాడుకుంటారని ఆయన చెప్పారు” అని రేవంత్ రెడ్డి గుర్తు చేశారుపరిపాలనలో సమూల మార్పులు తెచ్చి ఆదర్శంగా నిలిచిన వ్యక్తి పీవీ నరసింహా రావు అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. భూమిని పేదవాడికి అందుబాటులోకి తీసుకొచ్చిన వ్యక్తి పీవీ. పేదలకు భూములు పంచడానికి పీవీ బలమైన పునాదులు వేశారని అన్నారు.పీవీ మన మధ్య లేకపోయినా వారి సంస్కరణలు సదా ఆచరణీయం అని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. పీవీ ఘాట్, జైపాల్ రెడ్డి ఘాట్ లను అభివృద్ధి చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. వీరిద్దరూ తెలంగాణకు లంకె బిందెల్లాంటి వారని రేవంత్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు, అధికారులు పాల్గొన్నారు.





**తెలంగాణలో ముగిసిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పర్యటన**

తెలంగాణలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పర్యటన ముగిసింది. శీతాకాల విడిది నేపథ్యంలో ఈ నెల 18న రాష్ట్రానికి వచ్చిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా రాష్ట్రపతి, పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఇవాళ ఉదయం హకీంపేట్‌లో రాష్ట్రపతికి గవర్నర్ తమిళిసై సౌందర్ రాజన్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు శ్రీధర్ బాబు, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీతక్క, అధికారులు వీడ్కోలు పలికారు. అనంతరం ప్రత్యేక విమానంలో ఆమె ఢిల్లీకి పయనమయ్యారు.

# దుర్గమ్మ ఆలయంలో దొంగలు పడ్డారు



**చేర్యాల,డిసెంబర్ 23 అక్షిత ప్రతినిధి:**

చేర్యాల పట్టణ కడవెరుగురు రోడ్డు మార్గంలో రహదారి ప్రక్కన ఇటీవల శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి గుడిని నూతనంగా నిర్మించి,ఆలయ కమిటీ ఆధ్వర్యంలో,ఈనెల 14- 12- 2023 నుండి 17- 12- 2023 వరకు అమ్మవారి ప్రతిష్ట మహోత్సవ వేడుకలను ఘనంగా జరిపినారు. మరికొంత గుడి నిర్మాణ పనులు జరుగుతున్న నేపథ్యంలో శనివారంతెల్లవారుజామున 2,3 గంటల సమయంలో, దుర్గమ్మ గుడిలో ఉన్న కానుకల హుండీలను గుర్తు తెలియని వ్యక్తులు దొంగిలించడం జరిగింది. ఈ సమాచారాన్ని ఆలయ కమిటీ అధ్యక్షులు మరియు సభ్యులు పోలీస్ స్టేషన్లో సమాచారం తెలుపగా , దొంగిలించిన వ్యక్తుల కోసం వెంటనే ఎస్సై దామోదర్ పూర్తి దర్యాప్తుకై కేసు నమోదు, సమాచారం కొరకు గాలింపు చర్యలు చేపట్టారు. దుర్గమ్మ ప్రతిష్ట పండుగ జరిపి ఇంకా, తిరుగు వారం కూడా కాక ముందే, ఇలా జరగడం స్థానిక భక్తులు జీర్ణించుకో లేక పోతున్నారు.

# జనవరి 12న ఛలో పార్లమెంట్ ముట్టడిని విజయవంతం చేయండి

## ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి ధర్మ భిక్షం..

**జనగాం, అక్షిత ప్రతినిధి:**

జనగామ జిల్లా ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం స్థానిక ఎబివి జూని యర్ కళాశాలలో నిర్వహించారు ఈ కార్యక్రమానికి ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ధర్మ భిక్షం ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ జనవరి 12న ఢిల్లీలో జరగనున్న చలో పార్లమెంట్ ముట్టడిని విజయవంతం చేయాలని అన్నారు అందరికీ ఉచిత విద్య ఉపాధి ని కల్పించాలని భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ మరియు ఇతర 16 లౌకిక విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో దేశ ప్రజలందరికీ ఉచిత విద్య ఉపాధి కల్పనకై చలో పార్లమెంట్ మార్చ్ నిర్వహిస్తున్నాం అని అన్నారు. ఇంతవరకు గడచిన పది సంవత్సరాలలో కేంద్ర ప్రభుత్వం విద్యారంగానికి అత్యంత తక్కువగా నిధులు కేటాయిస్తుందని ఆరోపించారు నూతనంగా ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్రంలో ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికైనా విద్యారంగానికి అత్యంత ఎక్కువగా నిధులు కేటాయించాలని అలాగే ఈ సంవత్సర బడ్జెట్లో కనీసం 20 శాతం కేటాయించాలని డిమాండ్ చేశారు, కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన జాతీయ విద్యా విధానం దేశ విద్య రంగానికి అత్యంత ప్రమాదకరమని అన్నారు నూతన జాతీయ విద్యా విధానం గనుక అమలయితే చదువుకోవడం కాకుండా చదువు కొనుక్కోవడమే జరుగుతుందని ఆరోపించారు, ఏ కేంద్ర విశ్వవిద్యాలయాల్లో చూసుకున్న ప్రభుత్వాలు చేస్తున్న అన్యాయాలకు దురాక్రమనలకు దోపిడీకి వ్యతిరేకంగా విద్యార్థి సంఘాలు గళం ఎత్తుతున్నాయని వాటిని అణచివేయడానికి కేంద్ర ప్రభుత్వం యుజిసి ద్వారా ప్రజాస్వామికమైన సర్క్యులర్ లను రిలీజ్ చేస్తూ నిరసన తెలుపుతున్న విద్యార్థుల పైన విద్యార్థి సంఘాల పైన ఫైన్లు వేస్తూ దుర్మార్గమైన దుస్థితికి విశ్వవిద్యాలయాల స్థాయిని దిగదారుస్తున్నాయని ఆరోపించారు ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం ఫాసిస్టు నియంత్రతో పాలన మానుకోవాలని హెచ్చరించారు ఎస్ఎఫ్ఐ ఇతర లౌకిక సంఘాలు నిర్వహించే చలో పార్లమెంట్ మార్చ్ ను మేధావులు ప్రజాస్వామికవాదులు యువత విద్యార్థులు యావత్ ప్రజానీకం అత్యధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు సందీప్, కమిటీ సభ్యులు సాయి, రామ్, కార్తీక్, పవన్, చరణ్, రాజ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.



# ఖమ్మం లో పుష్పా ఫ్యామిలీ రెస్టారెంట్ ప్రారంభం



**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

ఖమ్మం నగరం బల్లేపల్లిలో రిలయన్స్ స్మార్ట్ పాయింట్ ఎదురుగా పుష్పా ఫ్యామిలీ రెస్టారెంట్ ని ప్రారంభించారు. కాకినాడ సీ ఫుడ్స్ టేస్టులో తగ్గేదేలే అనే విధంగా రవ్వ చాప శీలావతి గురక రొయ్యలు వీరి ప్రత్యేకతలు ఉన్నాయని నిర్వాహకులు తెలిపారు. కాటేపల్లి జనార్దన్ రావు కాటేపల్లి రాజేష్ ల ఆధ్వర్యంలో ఘనంగా ప్రారంభించారు.ఈ రెస్టారెంట్ నుండి ఆర్డర్లపై జొమోటో స్విగ్గి ద్వారా ఇంటి వద్దకే డెలివరీ సేవలు సైతం ఉన్నాయని తెలిపారు.

# మంత్రి సురేఖను మర్యాద పూర్వకంగా కలిసి అభినందించిన వరంగల్ సిపి

వరంగల్,అక్షిత బ్యూరో: రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టి తొలిసారి జిల్లాకు విచ్చేసిన మంత్రి శ్రీమతి కొండా సురేఖను ఆర్, బి అతిథి గృహంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందచేసి శుభాకాంక్షలు తెలుపుతున్న వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా.



# దరిపల్లి అనంత రాములు పాలిటెక్నిక్ కళాశాలలో ముగిసిన క్యాంపస్ ఆఖరి ఇంటర్వ్యూలు

ఖమ్మం/ అక్షిత బ్యూరో :

ఖమ్మం రూరల్ మండలం సత్యనారాయణపురం కొత్తూరు గ్రామ శివారులో గల దరిపల్లి అనంత రాములు కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ (డేర్ పాలిటెక్నిక్ కళాశాల) నందు ఆడిటోరియం నందు ప్రముఖ హిందుస్థాన్ కోకో-కోలా బేవరేజెస్ ప్రైవేట్ లిమిటెడ్ హెచ్ఆర్ ప్రతినిధి అయిన ప్రశాంతి వారి గ్రీన్ ఫీల్డ్ న్యూ ప్లాంట్ సిద్దిపేట్ కొరకు 21 న అర్హత ప్రతిభ కలిగిన 25 మందిని ఎంపిక చేసిన వారిలో 21 మంది హాజరవుగా వారికి నిర్వహించిన ఆఖరి టెక్నికల్ పర్సనల్ ఇంటర్వ్యూలో ఐదుగురు ప్రయారిటీ షార్ట్ లిస్టెడ్ చేశారు. ఈ పూల్ క్యాంపస్ ప్లేస్మెంట్ డ్రైవ్ కి చుట్టుపక్కల ఉన్న ఖమ్మం భద్రాచలం ఇల్లందు మహబాద్ వరంగల్ కోదాడ సూర్యాపేట మిర్యాలగూడ యాదాద్రి భువనగిరి హైదరాబాద్ తదితర ప్రాంతాల నుంచి సెలెక్ట్ అయిన విద్యార్థిని విద్యార్థులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో దరిపల్లి విద్యాసంస్థల అధినేత ప్రిన్సిపాల్ ప్లేస్మెంట్ ఆఫీసర్ డాక్టర్ దరిపల్లి కిరణ్ పాల్గొని షార్ట్ లిస్ట్ అయిన విద్యార్థిని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలుపుతూ వారికి విద్యా సంవత్సరం పూర్తి అవగానే కంపెనీ యందు నేరుగా ఉద్యోగం సంవత్సరానికి 3,50,000/- రూపాయల వేతనం రావటం అనేది శుభపరిణామన్నారు. షార్ట్ లిస్ట్ అయిన వారు వివిధ జిల్లాల ప్రభుత్వ ప్రైవేట్ పాలిటెక్నిక్ కి సంబంధించిన డిప్లమా




ఎలక్ట్రికల్ ఎలక్ట్రానిక్స్ మెకానికల్ విద్యార్థిని విద్యార్థులు ఉన్నారు. జనవరి 2024 లో దరిపల్లి ప్లేస్మెంట్ వింగ్ ద్వారా వివిధ కంపెనీలలో ప్లేస్మెంట్ కొరకు సమీపంలో గల విద్యార్థినీ విద్యార్థులకు కళాశాల యందు ప్రత్యేక తర్ఫీదు ఇస్తున్నట్లు తెలియజేశారు. మా దగ్గరకు వచ్చే ప్రతి విద్యార్థిని విద్యార్థులకు ప్లేస్మెంట్ కి పంపించే విధంగా పని చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రశాంతి రంజిత్ కొమరేష్ కళాశాల సిబ్బంది రవిచంద్ర ప్రభాకర్ ప్రసన్న పుల్లయ్య విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# బోగారం వద్ద మినీ ట్రావెల్ బస్సు బోల్తా

- తృటిలో తప్పిన పెను ప్రమాదం

- డ్రైవర్ తో సహా 13 ప్రయాణికులు..

- పలువురికి గాయాలు....

- చికిత్స నిమిత్తం రామన్నపేట ఏరియా ఆసుపత్రి తరలింపు







నకిరేకల్ అక్షిత ప్రతినిధి

యాదాద్రి భువనగిరి జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్లితే జిల్లాలోని రామన్నపేట మండలం, బోగారం గ్రామం వద్ద టైర్ పగిలి మినీ ట్రావెల్ బస్సు బోల్తా పడడంతో 14 మందికి గాయాలయ్యాయి. ప్రయాణికులు సిద్దిపేట జిల్లాకి చెందిన 14 మంది వీరు సిద్దిపేట నుండి అరకు టూర్ లో భాగంగా వెళ్లే క్రమంలో ప్రమాదం చోటుచేసుకుంది. గాయలైన వారిని రామన్నపేట ఏరియా ఆసుపత్రి కి తరలించారు. గాయలైన వారిలో బి.బాలరాజు, వైకుంఠం, బి.అశోక్, జి.కృష్ణ, టి.ప్రవీణ్, ఎండీ.అక్బర్ బాషా, జి.సుభాష్, సీహెచ్.దేవేందర్, పి.అనందన్, టి.పరుషారాముల, డి.నర్సింహా, బాలరాజు, దేవరాజు లు ఉన్నారు.



# తెలంగాణ రాష్ట్ర చెస్ జట్టు కోచ్ గా చిట్యాల జెడ్పిహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయుడు ఎంపిక

అక్షిత , చిట్యాల :



ఈనెల 25 నుండి 30 వరకు తమిళనాడు రాష్ట్రంలోని వెల్లూరు లో జరిగే 67వ జాతీయ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ చెస్ పోటీలకు తెలంగాణ రాష్ట్ర జట్టు కోచ్గా చిట్యాల జెడ్పిహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయుడు కరుణాకర్ రెడ్డి ఎంపికయ్యాడు. అండర్ 14, 17, 19 విభాగాల్లో తెలంగాణ రాష్ట్ర%శీ% నుంచి 15 మంది బాలురు, 15 మంది బాలికలు ఈ చెస్ పోటీలలో పాల్గొననున్నారు. ఈనెల 18 నుండి 20 వరకు మంచిర్యాలలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీలకు కరుణాకర్ రెడ్డి కన్వీనర్ గా వ్యవహరించాడు. ఈ పోటీలలో నల్గొండ జిల్లా నుండి అండర్ 14 విభాగంలో రమ్య, అండర్ 19 విభాగంలో దివ్య భవాని లు పాల్గొననున్నట్లు ఆయన తెలిపారు..

# లోక్ అదాలత్... వివాదాలకు చెక్

జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ, యాదాద్రి-భువనగిరి

యాదాద్రి భువనగిరి, అక్షిత ప్రతినిధి :

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన న్యాయమూర్తి మరియు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ అధ్యక్షులు ఎ. జయరాజు డిసెంబర్ 30వ తేదిన నిర్వహించే జాతీయ లోక్ అదాలత్ పై జిల్లాలోని న్యాయమూర్తులు, సివిల్, ట్రాఫిక్ పోలీసు వారితో సమీక్ష సమావేశాన్ని ఈరోజు నిర్వహించారు. ఈ కార్యాక్రమ%శీ%లో జిల్లా ప్రధాన న్యాయమూర్తి, అధ్యక్షులు, జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఎ. జయరాజు మాట్లాడుతూ ఈ నెల 30వ తేదీన నిర్వహించనున్న జాతీయ లోక్ ఆదాలత్ లో అధిక కేసుల పరిష్కారానికై న్యాయమూర్తులు, పోలీసు యంత్రాంగం కృషి చేయాలని, ఈ జాతీయ లోక్ ఆదాలత్ జిల్లా వ్యాప్తంగా అన్ని కోర్టుల ఆవరణలో 30న నిర్వహించబడుతుందని, ఇట్టి లోక్ ఆదాలత్ లలో రాజీ పడదగు అన్ని క్రిమినల్, సివిల్ కేసుల, భూ సేకరణ, ట్రాఫిక్ చాలాన కేసులలోని కక్షిదారులు, ఇతరులు అనగా టెలిఫోన్, బ్యాంకు వారికి ఋణ బకాయి చెల్లింపుల వివాదాలను పరిష్కరించుకోవచ్చని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ ప్రగతికి, సమాజ శ్రేయస్సుకు పాటుపడాలని తెలిపారు. ఆయా కోర్టుల పరిధిలలో ప్రి సిట్టింగ్స్ కూడా ఏర్పాటు చేసి కేసుల త్వరిత పరిష్కానికి కృషి చేస్తున్నట్లు తెలిపి, సమావేశములో పాల్గొన్న న్యాయమూర్ధులకు, పోలీసు వారికి తగు సూచనలు చేసారు. కార్యక్రమంలో మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి కె. మారుతి దేవి, అదనపు సీనియర్ సివిల్ జడ్జ్ మరియు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఇంచార్జ్ కార్యదర్శి శ్రీ కె. దశరథ రామయ్య, ప్రధాన జూనియర్ సివిల్ జడ్జ్ డి. నాగేశ్వర్ రావు, అదనపు జూనియర్ సివిల్ జడ్జ్ జి. కవిత, యాదాద్రి భువనగిరి, సివిల్ మరియు ట్రాఫిక్ పోలీసులు, న్యాయ సహాయ న్యాయవాదులు ఎస్. జైపాల్, జి. శంకర్ మరియు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రామన్నపేట, ఆలేరు, చౌటుప్పల్ న్యాయమూర్తులు పాల్గొన్నారు.



# మల్కాజ్గిరి పార్లమెంట్ నియోజకవర్గాల సమీక్ష సమావేశంలో పాల్గొన్న. బండి రమేష్

కూకట్ పల్లి, అక్షిత ప్రతినిధి:



మల్కాజ్గిరి పార్లమెంటు నియోజకవర్గం సమీక్ష సమావేశం పరిపాలన విభాగం కార్యాలయంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి మరియు టిపిసిసి ప్రతినిధి మధు యాష్కీ గౌడ్ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. మల్కాజిగిరి పార్లమెంటు పరిధిలో ఏడు నియోజకవర్గాల ఇన్చార్జిలు, కోఆర్డినేటర్లతో పాటు ముఖ్య నేతలతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల ఓటమికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో చురుగ్గా పనిచేసి పార్లమెంట్ అభ్యర్థిని గెలిపించెందుకు ప్రతి నాయకుడు కార్యకర్తలు కష్టపడి పని చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలని ప్రజలకు అందే విధంగా కృషి చేయాలని నియోజకవర్గ ఇంఛార్జిలకు సూచనలు ఇచ్చారు. నియోజకవర్గాలకు ఇన్చార్జిలే బాధ్యతలు తీసుకోనీ పనిచేయవలసి ఉంటుందని రాష్ట్ర ముఖ్యమంత్రి నేరుగా తెలియపరిచారని వివరించారు. పార్టీకి కట్టుబడి పని చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. పార్టీకి వెన్నుపోటు దారుల పట్ల తగిన చర్యలు ఉంటాయి. ఇప్పటికైనా జాగ్రత్తగా పనిచేసి ముందు జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో మన పార్టీ అభ్యర్థిని గెలిపించుకోవాలని కోరారు. ఈ విధంగా బండి రమేష్ మాట్లాడుతూ కూకట్ పల్లి నియోజకవర్గం అసెంబ్లీ ఎన్నికలలో జరిగిన పని తీరును మంత్రి దృష్టికి తీసుకుని వెళ్లారు. ఈ సమావేశంలో పాల్గొన్న నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జిలు బండి రమేష్, పరమేశ్వర్ రెడ్డి, వజ్రేష్ యాదవ్, హనుమంత్ రెడ్డి, భూపతి రెడ్డి, ముక్తార్,సత్యం శ్రీరంగం, తదితరులు పాల్గొన్నారు.

# బండి సంజయ్ మతి భ్రమించి మాట్లాడుతున్నారు

## -తబ్లిగీ జమాత్ గురించి ఆయన చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం

## -సామజిక కార్యకర్త యువ న్యాయవాది సాదిక్ షేక్

ఖమ్మం/ అక్షిత బ్యూరో :



వివాదాస్పద విద్వేష పూరిత ప్రసంగాలు వ్యాఖ్యలు చేయడం బండి సంజయ్ కి అలవాటుగా మారిందని పోలీసు వెంటనే చర్యలు తీసుకోవాలని సామజిక కార్యకర్త యువ న్యాయవాది సాదిక్ షేక్ డిమాండ్ చేశారు.నిన్న మీడియాతో మాట్లాడుతూ గౌరవ ఎంపీ గా ఉంటూ రాజ్యాంగం పై ప్రమాణం చేసిన ఆయన కుల మత విద్వేష పూరిత వ్యాఖ్యలు చేయడం తగదన్నారు.తబ్లిగీ జమాత్ గురించి ఆయన చేసిన మత మార్పిడి టెర్రరిజం వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం వారు ఆ వ్యాఖ్యలను ఉపసంహరించుకుని క్షమాపణలు కోరాలి అని డిమాండ్ చేశారు.సుప్రీం కోర్టు కరోనా అంశం లో జమాత్ కు క్లీన్ చిట్ ఇచ్చింది.తప్పుడు ప్రచారం చేసిన గోది మీడియా వారికి కూడా క్షమాపణలు కోరమని ఆదేశాలు ఇచ్చింది.ప్రతి అంశాన్ని రాజకీయ దురుద్దేశం తో మసి పూసి మారేడు కాయ్ చేయడం బట్ట కాల్చి మీద వేయడం మానుకోవాలన్నారు.మైనారిటీ ఫండ్ నుంచి నిధులు విడుదల అయితే దాన్ని కూడా కుట్రపూరితంగా ఇజ్తేమా ప్రోగ్రాం ను అడ్డుకుంటా అని అవాంతరాలు సృష్టించాలని చూడటం తగదన్నారు.ఎటువంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకున్న బండి సంజయ్ ని పోలీసు లు బాధ్యుడు గా చేర్చాలి.కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. గతంలో ఎన్నో సార్లు శాంతియుతంగా లక్షలాది జనాలతో మీటింగ్ లు నిర్వహించింది తబ్లిగీ జమాత్. ఎక్కడా ప్రజలకు జమాత్ వారు గవర్నమెంట్ ఫండింగ్ కానీ జనాల నుండి చందాలు సేకరించరు అసలు రాజకీయాల గురించి ఎన్నడూ మాట్లాడని జమాత్ గురించి వారు మత మార్పిడి చేసే సంఘం అని బండి సంజయ్ అన్నారని ముస్లీం సమాజానికి క్షమాపణలు చెప్పాలన్నారు.పూర్తి అవగాహన లేకుండా వ్యాఖ్యలు చేశారనేది స్పష్టంగా అర్థం అవుతుంది.వాస్తవాలు తెలుసుకొని మాట్లాడితే బాగుంటుందని హితవు పలికారు.జమాత్ లో ఉండే సభ్యులు అన్ని రంగాల్లో ఉన్నారు.డాక్టర్ లు గా లాయర్లు గా ఇంజనీర్ లు గా ప్రతి రంగం లో ఉంటూ బాధ్యత కలిగిన పౌరులుగా సమాజానికి దేశానికి సేవ చేస్తున్నారు.గంగాజముని తెహ్జీబ్ పరమత సహనం ఇతర మతాలను గౌరవించాలి అని నేర్పించే జమాత్ తబ్లిగి జమాత్ అటువంటి జమాత్ సభ పై ఆయన వ్యాఖ్యలు సిగ్గు చేటు.తబ్లిఘి జమాత్ ఎక్కడా డిజిటల్ ప్రచారం బ్యానర్ లు ఫ్లెక్సీ లు పాంప్లెట్లు కూడా ప్రచురించదు అయినా వేల లక్షల మంది మీటింగ్ సభలకు హాజరు అవుతారు అది వారికున్న గొప్ప చరిత్ర తెలుసుకోవాలని హితవు పలికారు.

# వెంకటేశ్వర స్వామి ఆలయనికి విచ్చేసిన ఎమ్మెల్యే హరీష్ రావు....

నంగూనూర్, అక్షిత ప్రతినిధి:

వైకుంఠ ఏకాదశి సందర్బంగా మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు నంగునూర్వెంకటేశ్వర స్వామి ఆలయనికి వచ్చి వెంకటేశ్వర స్వామి నీ దర్శించుకుని నంగునూరు మండల ప్రజలు బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మమత ఉప సర్పంచ్ వార్డ్ మెంబర్స్ బి అర్ ఏస్ నాయకులు జైపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# భువనగిరి లో ఘనంగా క్రిస్మస్ సంబరాల వేడుకలు

## - ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి






చేర్యాల(భువనగిరి), డిసెంబర్ 23 అక్షిత ప్రతినిధి:

క్రిస్మస్ వేడుకలను పురస్కరించుకొని శనివారం క్రిస్మస్ సెలెబ్రేషన్స్ ఆర్గనైజింగ్ భువనగిరి పట్టణ మరియు మండల కమిటీ ప్రధాన కార్యదర్శి రెవరెండ్ పిన్నింటి స్టాన్లీ అధ్యక్షతన భువనగిరి పట్టణంలోని ఎంఎన్ఆర్ గార్డెన్స్ లో క్రిస్మస్ సంబరాల వేడుకలు ఏర్పాటు చేయగా, ఈ క్రిస్మస్ సంబరాల కార్యక్రమానికి ముఖ్యఅథిదిగా భువనగిరి ఎంఎల్ ఏ కుంభం అనిల్ కుమార్ రెడ్డి హాజరై క్రైస్తవులకు మరియు పాస్టర్లకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. మొదట ముఖ్య ప్రసంగీకులు ప్రొఫెసర్ రేవ ఎల్ కే మృత్యు%శీ%జయ క్రిస్మస్ సందేశము అందించారు. దైవజనులు రెవరెండ్ పిన్నింటి స్వామి దాస్ ప్రార్ధన ఆశీర్వాదం అందించారు. అనంతరం పాస్టర్లు ఎమ్మెల్యేతో కలిసి కేక్ కట్ చేసి స్వీట్లు పంచుకున్నారు.ఈ కార్యక్రమంలో టీ పిసిసి ప్రదాన కార్యదర్శి పోతనక్ ప్రమోద్ కుమార్,టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి తంగళ్లపల్లి రవికుమార్ర్, మాజీ మున్సిపల్ చైర్మన్ బట్టె జహంగీర్, కౌన్సిలర్ లు ఈరపాక నర్సింహా పడిగల ప్రదీప్,ఎస్సి సెల్ జిల్లా అధ్యక్షులు దర్గాయి హరిప్రసాద్, కొల్లూరి రాజు,పట్టణ అధ్యక్షులు కూర వెంకటేష్, సీనియర్ నాయకులు పోతంశెట్టి వెంకటేష్ ,బట్టు రాంజంద్రయ్య, డి ఓ, ఎంఆర్ ఓ,డిఎం డబ్ల్యు ఓ, జెట్ పి టీ సి, ఎంపిపి, ఆయా గ్రామాల సర్పంచ్ లు మరియు వెయ్యి మంది క్రైస్తవులు, పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే గాంధీ కి అభినందనల వెల్లువ.

కూకట్ పల్లి, అక్షిత ప్రతినిధి:



ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ కి శుభాకాంక్షలు తెలిపిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు సాయి బాబు చౌదరి శేరిలింగంపల్లి నియోజకవర్గం నుంచి భారీ మెజారిటీతో ముచ్చటగా మూడోసారి ఎమ్మెల్యేగా గెలుపొంది హ్యాట్రిక్ విజయం సాధించిన శుభసందర్భంగా ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ ని వివేకానంద నగర్ లోని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి హర్షం వ్యక్తం చేస్తూ ,శాలవతో సత్కరిస్తూ అభినందనలు తెలియచేసిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు సాయి బాబు చౌదరి.ఈ సందర్భంగా ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ మాట్లాడుతూ నా మీద విశ్వాసం ఉంచి ముచ్చటగా మూడోసారి ఎమ్మెల్యేగా భారీ మెజారిటీతో నన్ను గెలిపించిన శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలందరికీ నా హృదయపూర్వక ధన్యవాదాలు.

# బచ్చన్నపేట లో ఆటో డ్రైవర్ల ధర్నా..! రాస్తారోకో ...!!

### - ఉచిత బస్సుల సౌకర్యంతో వీధిన పడినామని ఆటో డ్రైవర్ల ఆందోళన ...



**జనగామ, అక్షిత ప్రతినిధి:**

కాంగ్రెస్ పార్టీ నూతన ప్రభుత్వంలో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించడం తో ఆటో కార్మికుల బతుకులు ఆగమయ్యాయని ఆటో డ్రైవర్ల ను ఆదుకోవాలని శనివారం మండల కేంద్రంలో అరగంట పాటు ధర్నా రాస్తారోకో నిర్వహించారు . ఈ సం దర్భంగా ఆటో డ్రైవర్ల యూనియన్ నాయకులు మాట్లాడుతూ చదువుకున్న ఉద్యోగాలు లేక డ్రైవర్ ఫీల్డ్ తో ఆటో వృత్తిని నమ్ముకొని కుటుంబాన్ని పోషించుకునే వారమని అన్నారు. ప్రస్తుత నూతన కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వస్తే మా బతుకులు బాగుపడతాయని అనుకుంటే ఉచిత బస్సుల ప్రయాణంతో ఆటో డ్రైవర్ల బతుకులు బజారులో పడేసే విధంగా దుర్భర పరిస్థితిలో కి తీసుకువచ్చారన్నారు . ఆటో కార్మికులకు ప్రత్యేక రాయితీ ఇస్తూ నెలకు కార్మిక పెన్షన్ సౌకర్యం కల్పించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ మండల అధ్యక్షుడు సందుల లక్ష్మణ్ , ప్రధాన కార్యదర్శి బొలుగుల లక్ష్మణ్, మండల ఉపాధ్యక్షులు మామిడాల ఐలయ్య , పురాణ రాంబాబు, ఎండి పాషా, బచ్చన్నపేట ఆదర్శ ఆటో యూనియన్ అధ్యక్షుడు పస్తం ఐలయ్య, ఎద్దు రమేష్ , తౌటి భాస్కర్, గుంటిపల్లి శ్రీనివాస్, కూరాకుల హరికృష్ణ గోలన్ కొండ రవి, ఎస్కె ఫాజిల్, ఒంటిమిల్లి శోభన్, పంజాల రమేష్, పోచన్నపేట చైతన్య ఆటో యూనియన్ నాయకులు మామిడి ఐలయ్య , దూడల సిద్ధులు , గద్ద చంద్రయ్య , మల్లేష్ , జూకంటి గణేష్ , తాడూరి భాను , సభ్యులు పలువురు పాల్గొన్నారు ...

# జనగామ జిల్లా సర్వసభ్య సమావేశం

### సంపత్ రెడ్డి మృతి పట్ల సంతాపం తెలిపిన జనగామ, పాలకుర్తి ఎమ్మెల్యేలు అధికారులు ప్రజాప్రతినిధులు....



**జనగామ, అక్షిత ప్రతినిధి:**

శనివారం నాడు, జనగామ జిల్లా ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం వైస్ చైర్ పర్సన్ గింగరబోయిన భాగ్యలక్ష్మి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిలుగా జనగామ, పాలకుర్తి శాసనసభ్యులు పల్లా రాజేశ్వర్ రెడ్డి, యశస్విని రెడ్డి, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పర్మార్ పింకేశ్ కుమార్, లు హాజరయ్యారు. ఈ సందర్భంగా జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ జిల్లా పరిషత్ చైర్పర్సన్ పాగాల సంపత్ రెడ్డి మరణం తీరనిలోటని ఆయన మృతికి తన ప్రగాఢ సంతాపం తెలియజేస్తున్నానని, ఆయన కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటామని తెలిపారు. పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, ఏంపిపీలు, జడ్పీటీసీలు, అధికారులు పాకాల సంపత్ రెడ్డి మృతికి సంతాప సుచితంగా ఆయనతో ఉన్న అనుబంధం గురించి మాట్లాడి సర్వసభ్య సమావేశాన్ని వాయిదా వేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో అనిల్ కుమార్, జిల్లా అధికారులు, ఎంపీపీలు జడ్పీటీసీలు అన్ని విభాగాల సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రతి సమస్య ను తక్షణమే పరిష్కరిస్తా..పాపిరెడ్డినగర్ అధ్యక్షుడు చంద్రారెడ్డి



**కూకట్ పల్లి, అక్షిత ప్రతినిధి:**

బస్తీలోని ప్రతీ సమస్యను గుర్తించి తక్షణమే పరిష్కరింపజేస్తానని కూకట్పల్లి డివిజన్ పాపిరెడ్డి నగర్ బస్తి వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు ఊట్ల చంద్రారెడ్డి అన్నారు. బస్తీలోని మధ్య రోడ్ లో ఏర్పడ్డ గోతులను గుర్తించిన ఆయన స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా శనివారం జీ హెచ్ ఎం సి సిబ్బంది చేపడుతున్న తాత్కాలిక మరమ్మత్తు పనులను చంద్రారెడ్డి దగ్గరుండి పరిశీలించారు. కార్యక్రమంలో సిబ్బందితో పాటుగా స్థానిక బస్తి వాసులు ఆనంతరములు,రాజేశ్వర రెడ్డి, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# జనగామలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

### కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కొమ్మూరు ప్రతాపరెడ్డి

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

జనగామ జిల్లా కేంద్రంలోని గాయత్రి గార్డెన్స్ ఏర్పాటు చేసిన క్రిస్మస్ వేడుకల కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జనగామ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొమ్మూరి ప్రతాప్ రెడ్డి , హాజరై వేడుకలను ఘనంగా నిర్వహించరు. అనంతరం క్రిస్టియన్ మత పెద్దలు, పాస్టర్లు, బిషప్ ఫాస్టర్ నల్ల జాన్ , అధ్యక్షతన దుస్తులను పంపిణీ చేసిన జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ...అనంతరం కొమ్మూరి ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ మత సామరస్యం,శాంతి వెల్లివిరి యాలన్నారు. ప్రతి ఒక్కరు ఆత్మగౌరవంతో బతకాలని సీఎం రేవంత్ రెడ్డి ఆకాంక్ష అని తెలిపారు. ఇందుకోసం అన్ని మతాల పండుగలను ప్రభుత్వ పండుగలుగానే గుర్తిస్తామని వెల్లడించారు. ఎన్నో మతాలున్న భారతదేశంలో చాలా పండుగలు జరుగుతాయని, వాటిని ప్రజలు సంతోషంగా జరుపుకోవడం వల్ల ఎప్పుడూ మంచి వాతావరణం ఉంటుందని ఆయన వ్యాఖ్యానించారు. క్రైస్తవుల అభివృద్ధికి, అభ్యున్నతికి కృషి చేస్తామని తెలిపారు ...



# భారత పార్లమెంట్లో ముష్కర్ల దాడి ప్రభుత్వ భద్రత వైఫల్యమే

### సిపిఎం కేంద్ర కమిటీ సభ్యుడు చెరుపల్లి సీతారాములు

**అక్షిత, చిట్యాల:**

భారత పార్లమెంట్లో ముష్కరులు దాడి చేయడం కేంద్ర ప్రభుత్వ భద్రతా వైఫల్యాలను తెలియజేస్తుందని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యుడు చెరుపల్లి సీతారాములు విమర్శించారు. శనివారం చిట్యాల పట్టణ కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. భద్రత వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి ప్రధాని మోడీ, హెూం మంత్రి అమిత్ షా తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. 146 మంది పార్లమెంట్ సభ్యులను ఒకేసారి సస్పెండ్ చేయడం దేశ చరిత్రలోనే బిజెపికి చెల్లిందని ఆవేదన వ్యక్తం చేశారు. బ్రిటిష్ కాలంలోని చట్టాలను సవరిస్తున్నామని చెబుతున్న బిజెపి ఎలాంటి చర్చ లేకుండానే మోజువాని ఓటుతో ఆమోదింప చేయడం బాధాకరమన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపికి ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలని విజ్ఞప్తి చేశారు. ముష్కరులకు పార్లమెంట్ ప్రవేశానికి అనుమతి టోకెన్లు ఇచ్చిన పార్లమెంట్ సభ్యులపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం శోచనీయమని అన్నారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు అవిశెట్టి శంకరయ్య, జెల్లల పెంటయ్య, మండల పార్టీ నాయకులు సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు...



# క్రీస్తు బోధనలు ఆదర్శనీయం

**- జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి**




**జనగామ, అక్షిత ప్రతినిధి:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా క్రిస్మస్ పండుగ వేడుకలు నిర్వహించారు..జనగామ పట్టణం వడ్లకొండ రోడ్డులోని ఎస్సార్ గార్డెన్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని క్రిస్మస్ కేక్ కట్ చేసి క్రైస్తవులను ఉద్దేశించి ప్రసంగించారు..ప్రపంచంలో అత్యధిక శాతం క్రైస్తవ మతం ఉందని శాంతి సమా ధానాలు సమానత్వాలకు నిదర్శమన్నారు. క్రీస్తు బోధన లోని ఆయన మార్గంలో అందరూ నడుచుకోవాలన్నారు. నియోజకవర్గ పరిధిలో పేద క్రైస్తవులు పండుగ వాతావరణం లో క్రిస్మస్ జరుపుకోవాలని ప్రభుత్వం తరపున కానుకలు పంపిణీ చేయడం జరుగుతుం దన్నారు. క్రైస్తవ కమిటీల ఆధ్వర్యంలో విందు భోజనాలు ఏర్పాటు చేయడం జరిగిందని, క్రైస్తవుల సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి సమస్యలను పరిష్కరిస్తామన్నారు. క్రైస్తవులందరికీ ముందస్తు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ పోకల జమున, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ బల్దే సిద్ధి లింగం,జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి సయ్యద్ ఇస్మాయిల్, డిఎఓ వినోద్ కుమార్, జడ్పీ సీఈవో అనిల్ కుమార్, డిపిఓ రంగాచారి, జనగామ స్టేషన్ ఘన్పూర్ ఆర్ డి వో లు మురళీకృష్ణ, రామ్మూర్తి, క్రైస్తవ సంఘాల పాస్టర్స్, ప్రజాప్రతినిధులు, ఎంపీపీలు, జడ్పిటిసిలు, సర్పంచులు, మున్సిపల్ కౌన్సిలర్లు, పాల్గొన్నారు.

# బండ నాగారంలో నూతనంగా నిర్మిస్తున్న..! దుర్గామాత ఆలయానికి విరాళాలు అందజేత...!!

**సర్పంచి శివరాత్రి కవిత రాజనర్సు...**

**జనగామ, అక్షత ప్రతినిధి:**



జనగామ జిల్లా బచ్చన్నపేట మండలంలోని బండ నాగారం గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న దుర్గామాత ఆలయానికి, చల్ల మేఘనాథ్ రెడ్డిగుడికి గ్రైనేట్ సుమారు లక్షల 50 వేల రూపాయిల విలువ గల గ్రానైట్ ను విరాళంగా అందించారు, నూకల మహేందర్ రెడ్డి లక్ష్మాపూర్ గ్రామవాసి రొంపిల్లి కనకారెడ్డి గోపిరాజు పల్లి, బండ నాగారం దుర్గమ్మ ఆలయానికి పార్కింగ్ టైల్స్ విరాళంగా అందించారు, విరాళాలు అందించిన వారందరికీ సర్పంచ్ శివరాత్రి కవిత రాజనర్సయ్య దుర్గమ్మ తల్లి వారిని చల్లగా చూడాలి అని అన్నారు, ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్ మల్లారెడ్డి, ఏల్ల చంద్రారెడ్డి,జంగిలి సాయిలు,జంగిలి స్వామి, నిడిగొండ సత్తయ్య, గౌరారం కనకయ్య, భూస రాజు గణేష్, తదితరులు ఉన్నారు.

# స్మార్ట్ కిడ్జ్‌లో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు






**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

ఖమ్మం నగరం స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో శనివారం సెమీ క్రిస్మస్ సంబురాలు నిర్వహించారు. పాఠశాలలో ఏర్పాటుచేసిన ఏసుక్రీస్తు జన్మ వృత్తాంతాన్ని తెలియజేసే సన్నివేశాలు అందరినీ ఆకట్టుకున్నాయి. మేరీ మాత పశువుల పాకలో బాల యేసుకు జన్మనివ్వడం. దేవదూతలు గొర్రెల కాపర్లు ఆశీర్వాదాలు అందించడం వేగుచుక్క ప్రభువు జన్మస్థానాన్ని తెలియచెప్పే సన్నివేశాలలో పాఠశాల చిన్నారులు వేషధారణలతో అబ్బురపరిచారు. మేరీ మాత శాంతా క్లాజ్ క్రిస్మస్ ట్రీ దేవదూతలు గొర్రెల కాపరుల వేషధారణలో చిన్నారులు ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చింత నిప్పు కృష్ణచైతన్య మాట్లాడుతూ ఏసుప్రభువు జన్మదినం క్రిస్మస్ ప్రపంచానికే పెద్ద పర్వదినం అని కరుణామయని బోధనలు అందరికీ మార్గదర్శకమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య ప్రిన్సిపాల్ ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# పల్లా ను సత్కరించిన నర్మేట ఎంపీపీ, ఎంపీటీసీలు

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో జనగామ నియోజక వర్గ శాసనసభ్యులుగా విజయం సాధించిన డా.పల్లా రాజేశ్వర్ రెడ్డిని శనివారం జిల్లా కేంద్రంలోని ఆయన నివాసంలో నర్మెట ఎంపీపీ, ఎంపీటీసీలు మర్యాద పూర్వకంగా కలిశారు..ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లాకు శాలువతో సత్కరించి ఆయన చిత్రపటంను బహుమతిగా అందచేశారు..ఈ కార్యక్రమంలో నర్మెట్ట మండల ఎంపీపీ తేజావత్ గోవర్ధన్ నాయక్, నర్మెట్ట, తరిగొప్పుల మండలాల బిఆర్ఎస్ పార్టీ కన్వీనర్ పెద్ది రాజిరెడ్డి, వైస్ ఎంపీపీ మంకేన ఆగిరెడ్డి, లింగాల లక్ష్మి, ఎంపీటీసీలు ఏర్పుల చైతన్య హేబినేజర్, బానోత్ లలిత సోమ్లా, ముక్కెర యాదమ్మ రామస్వామి, కో-ఆప్షన్ గాదె జోజిరెడ్డి, కొర్ర రాజ్ కుమార్, నాయకులు తదితరులు పాల్గొన్నారు...

# పోటెత్తిన భక్తులు

## వైకుంఠ ఏకాదశి వేడుకల్లో పాల్గొన్న తుమ్మల నాగేశ్వరరావు, బీర్ల ఐలయ్య

**యాదాద్రి భువనగిరి, అక్షిత ప్రతినిధి :**

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రం యాదాద్రి శ్రీ లక్ష్మి నరసింహస్వామి వారి ఆలయంలో ఉత్తర ధ్వారా దర్శనోత్సవ కార్యక్రమంలో వ్యవసాయ,మార్కెటింగ్,టెక్స్ టైల్స్,హాండ్ లూమ్స్,మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ,ప్రభుత్వం విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పాల్గొన్నారు. ముందుగా స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఉత్తర ద్వారం నుండి శ్రీ లక్ష్మి నరసింహస్వామి వారిని దర్శించుకున్నారు. ప్రధాన ఆలయంలో ప్రత్యేక పూజలు చేసారు. అర్చకులు,తుమ్మల నాగేశ్వరరావు , బీర్ల ఐలయ్య ప్రత్యక ఆశీర్వచనం చేశారు. ఆలయ అధికారులు లడ్డు ప్రసాదాన్ని అందజేశారు. ఈ ఉత్తర ద్వార దర్శనానికి వందలాదిగా భక్తులు పోటెత్తారు.



# మంత్రి సీతక్కకు శుభాకాంక్షలు తెలిపిన నాగరి గారి ప్రీతం, చిరుమర్తి రాజు

**కూకట్ పల్లి, అక్షిత ప్రతినిధి:**

తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మరియు శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్కని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఎస్సీ విభాగం రాష్ట్ర అధ్యక్షులు నాగరి గారి ప్రీతం, తో కలిసి చిరుమర్తి రాజు శనివారం మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాన్ని అందజేసి హార్థిక శుభాకాంక్షలు తెలిపారు.

